RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :161 | మంగళవారం సెప్టెంబర్ 29,2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

మోదీ ఎలక్షన్ కమిషన్ ను ఉపయోగించుకుంటున్నారు

సర్ గో బ్యాక్ అని నినదిస్తూ దేశమంతా ఏకం కావాలి సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 28:
దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్ కు ప్రాధాన్యత ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రతిదీన్ మీడియా నెట్వర్క్ , అస్సాం ఆధ్వర్యంలో నిర్వహించిన ది కాంక్లేవ్ 2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం నాణ్యమైన విద్య, న్యూట్రిషన్ ఆహారం అందించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
చదువు వల్లే అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి చేరుకున్నారని చెప్పారు.
చదువుకోవడం వల్లే మన్మోహన్ సింగ్ ప్రధాని స్థాయికి ఎదిగారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
అబ్దుల్ కలాం రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించడమే మా మొదటి ప్రాధాన్యత అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. అందుకే ప్రైవేటుకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12 గా తరగతి వరకు ఎడ్యుకేషన్ కు ప్రాధాన్యతనిస్తున్నామని సీఎం వివరించారు. 12 వ తరగతి తర్వాత స్కిల్స్ కు
అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం.
అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. దీనికి
ఆనంద్ మహీంద్రా ను బోర్డ్ చైర్మన్ గా నియమించాం అని ఆయన తెలిపారు.

పేజి 2లో ▶



రబీ జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ ప్రగతి

విత్తనాల లభ్యత, సహజ వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయంలో రాష్ట్ర పురోగతిని వివరించిన అధికారులు



2లో

రబీ 2026--27 సీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణను జాతీయ స్థాయిలో ప్రదర్శించింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని పూసా ఎన్ఏఎస్‌సీ కాంప్లెక్స్‌లోని భారతరత్న సి. సుబ్రమణ్యం ఆడిటోరియంలో సెప్టెంబర్ 28- 29 తేదీల్లో నిర్వహిస్తున్న రబీ 2026 జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ అధికారులు రాష్ట్ర ప్రగతిని వివరించారు.

భూసమస్య పరిష్కారానికి రీసర్వే ఏకైక మార్గం

ప్రతి జిల్లాలో70 రెవెన్యూ గ్రామాలతో తొలి దశ సర్వే

- నక్షాలు లేని మరో 413 గ్రామాల్లోనూ సమగ్ర భూసర్వే
- దశాబ్దాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ భారతి లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



రాష్ట్రంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూసర్వే ఏకైక పరిష్కారమార్గమని
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గనిర్దేశం ప్రకారం భూసమస్యలకు సంబంధించి దీర్ఘకాలిక సమస్యల్లో కొన్నింటిని ఇప్పటికే పరిష్కరించడం జరిగిందని త్వరలో మరికొన్నింటికి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా నాలుగు గోడల మధ్య ఆలోచన చేయకుండా ప్రజల కోణంలో ఆలోచన చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, జియో కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి గారు వివరించారు

పేజి 2లో ▶

సీఈసీ, భాజపా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి: మంత్రి ఉత్తమ్



సూర్యాపేట: కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇష్టం లేని వారి ఓట్లను తొలగిస్తున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. సీఈసీ ద్వారా ఓటరు జాబితాను ప్రభావితం చేస్తున్నారని విమర్శించారు. సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నిర్వహించిన ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. " రాష్ట్రాల్లో ఓట్లు తొలగించి భాజపా అధికారంలోకి వస్తోంది. తొలగించిన ఓట్లు చేర్చే అవకాశం లేకుండా కుట్ర చేస్తున్నారు. తెలంగాణలో 30శాతం ఓట్లు ప్రభావితం అవుతున్నాయి. ఇలాంటి కుట్రలకు పాల్పడిన సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి. దేశంలో సీఈసీ, భాజపా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి. సీఈసీని తొలగించేంత వరకు రాహుల్ నాయత్వంలో పోరాటం చేస్తూనే ఉంటాం. ఎన్ని కుట్రలు చేసినా.. రాహుల్ ప్రధాని కావడం ఖాయం" అని ఉత్తమ్ అన్నారు.

పేజి 2లో ▶

బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రూ. 60 కోట్లతో 50 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు

- రూ. 450 కోట్లతో 1.30 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు జమ
- నవంబర్ నుంచి 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం
- ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పెంపు



2లో

రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో బీసీ సంక్షేమ శాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,

భారత కోస్ట్‌గార్డ్ సాహసం.. సముద్రంలో తప్పిన భారీ ప్రమాదం



భారత కోస్ట్‌గార్డ్ సమయస్ఫూర్తితో సముద్రంలో భారీ ప్రమాదం తప్పింది. ఒకవైపు ఇంజిన్ వైఫల్యం, మరోవైపు లీకేజీ కారణంగా బాలాస్ట్ ట్యాంక్‌లోకి నీరు చేరడంతో సముద్రంలో అస్థిరంగా మారిన ఓ విదేశీ నౌకను నీటమునగకుండా కాపాడింది. ఒడిశాలోని పారాదీప్ తీరానికి సుమారు 37 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది.
ఐసీజీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎంటీ సీగల్ 9 అనే నౌక 23 మంది సిబ్బంది, 9,000 మెట్రిక్ టన్నుల పామాయిల్ లోడ్‌తో ఒడిశాకు వస్తోంది. అయితే.. ఆదివారం ప్రధాన ఇంజిన్ ఫెయిలయ్యింది. దీనికి తోడు బాలాస్ట్ ట్యాంక్‌లోకి నీరు వేగంగా ప్రవేశించడంతో.. నౌక ప్రమాదకరంగా ఒకవైపు వంగిపోయింది.

పేజి 2లో ▶

బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివైతే.. పోలీసుల పహారా ఎందుకు?: కేటీఆర్



హైదరాబాద్: బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివే అయితే.. పోలీసుల పహారా ఎందుకని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. 420 హామీలు ఇచ్చి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు. రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు భూములు తీసుకుంటున్నారని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా బహదూర్‌గూడకు చెందిన రైతులతో తెలంగాణ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు భూములు కోల్పోయే రైతులతో మాట్లాడారు."బహదూర్‌గూడ రైతుల సమస్య గతంలో కేసీఆర్ దృష్టికి తెచ్చిఉంటే.. 10 నిమిషాల్లో పరిష్కరించేవారు. ఇందిరమ్మ రాజ్యం అంటే.. పెద్దల భూములు ముట్టకుండా పేదల భూములు తీసుకోవడమా? బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు. ఈ పేదల తరఫున పోరాడేందుకు బీఆర్ఎస్ ఉంది. భూములు కొనడం.. అమ్మడమే.. రేవంత్‌రెడ్డికి తెలిసిన ఏకైక విద్య. ఫార్మాసిటీకి సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇస్తామని గతంలో అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఫార్మాసిటీ భూములు తిరిగి ఎందుకు ఇవ్వలేదు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

- బహదూర్‌గూడ భూములపై కేటీఆర్ ప్రశ్న
- ప్రభుత్వ భూములైతే పోలీసుల పహారా ఎందుకు?
- బుల్లెట్ ట్రైన్‌తో రైతుల భూముల సేకరణ
- పేదల భూములు తీసుకుంటే ఊరుకునేది లేదు
- రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాటం
- ఫార్మాసిటీ భూములు రైతులకు ఇవ్వాలని డిమాండ్

ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలి: సుప్రీం కోర్టు



సీబీఎస్ఈ బోర్డు పరిధిలో ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ ఏడాది 7, 8, 9వ తరగతి విద్యార్థులకు కల్పించినట్లుగానే ఈ విధానం నుంచి ఆరో తరగతికి కూడా మినహాయింపు ఇవ్వాలని ఆదేశించింది. 2027 ఏప్రిల్ 1 నుంచి త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని సూచించింది. సీబీఎస్ఈ త్రిభాషా విధానంలోని అంశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు జారీ చేసింది.
అకస్మాత్తుగా సీబీఎస్ఈ (జదీూజు) భాషా విధానం మార్చడంపై సుప్రీం కోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. ఇప్పటికే ఇతర భాషలు ఎంచుకున్న విద్యార్థులు మధ్యలో మరో భాషకు మారాలంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ విషయంపై పిటిషన్ దాఖలు చేసిన పాఠశాలలను సంప్రదించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

మంచి కథకు మర్మమేది?



నేటి యువ కథకులు చాలామంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కథా శిల్పం. అద్భుతమైన సామాజిక ఇతివృత్తం తీసుకున్నప్పటికీ, దానిని కళాఖండంగా మలచడంలో తరచుగా తడబడుతున్నారు. దీనికి మూల కారణం కథకు, కథనానికి మధ్య ఉన్న తాత్విక వ్యత్యాసాన్ని సరిగ్గా పట్టుకోలేకపోవడమే.

చాలామంది వర్ధమాన రచయితలు కథ, కథనం రెండూ ఒకటే అనుకుంటారు. కానీ సాహిత్య సిద్ధాంతాల ప్రకారం ఈ రెండింటికి మధ్య చాలా సూక్ష్మమైన, స్పష్టమైన వ్యత్యాసం ఉంది. ఆంగ్ల నవలా రచయిత, విమర్శకుడు ఇ.ఎమ్. ఫోర్‌స్టర్ తన గ్రంథం 'ూంజూవఖిం శీట్‌ష్ణవ చీశీజవశ్రీ'లో ఈ రెంటి గురించి ఒక మంచి నిర్వచనం ఇస్తాడు: 'రాజు చనిపోయాడు, ఆ తర్వాత రాణి చనిపోయింది' అనడంలో కేవలం కాలక్రమం మాత్రమే ఉంది. ఇది ఒకదాని తర్వాత ఒకటి జరిగిన సంఘటనల సమాహారం. దీనిని ఫోర్‌స్టర్ 'కథ' అంటాడు. 'రాజు చనిపోయాడు, ఆ వియోగాన్ని తట్టుకోలేక గుండె పగిలి రాణి చనిపోయింది' అన్నప్పుడు అక్కడ కార్య--కారణ సంబంధం ఉంది. ఫోర్‌స్టర్ దీనిని 'కథనం' అన్నాడు.

అనగా, కథ అనేది భౌతికంగా జరిగే సంఘటనల సమూహం అయితే, కథనం అనేది ఆ సంఘటనల వల్ల పాత్రల అంతరంగంలో వచ్చే భావోద్వేగ, మానసిక పరిణామాల క్రమం. కథలో పాఠకుడు 'తర్వాత ఏమవుతుంది?' అని ఆత్రపడితే, కథనంలో 'ఎందుకిలా జరిగింది? ఆ పాత్ర మానసిక స్థితి ఏమవుతుంది?' అని ఆలోచిస్తాడు. తెలుగు కథా సాహిత్యంలో ఈ శిల్పాన్ని అత్యద్భుతంగా ప్రదర్శించిన ఒక కథ పాలగుమ్మి పద్మరాజు 'గాలివాన'. ఒక రైలు ప్రయాణం, గాలివాన, ఒక పెద్దమనిషి ఒక బిచ్చగత్తెతో రాత్రి గడపడం, ఉదయానికి ఆమె చనిపోవడం అనేది కేవలం పైకి కనిపించే కథ. కానీ ఆ పెద్దమనిషి అహంకారమూ, హోదా పట్ల అతనికి ఉన్న గర్వమూ ప్రకృతి సృష్టించిన భీభత్సం ముందు ఎలా తుడిచిపెట్టుకు పోయాయి, ఒక అనామక బిచ్చగత్తె చావు అతనిలో ఎలాంటి తాత్విక శూన్యాన్ని సృష్టించిందీ అన్నది అసలు కథనం. ఆ పాత్రలోని మానసిక పతనమే ఈ కథను విశ్వస్థాయికి తీసుకు వెళ్లింది. రచయితలు కేవలం సంఘటనల మీద కాకుండా, ఆ సంఘటనలు పాత్రల మీద చూపే మానసిక ప్రభావం మీద కూడా దృష్టి పెట్టాలి.

కథ ప్రారంభం పాఠకుడిని కథలోకి లాగే అయస్కాంతం లాంటిది. పాత తరంలో వలె వాతావరణ వర్ణనలతో, పాత్రల పరిచయాలతో కథ మొదలుపెడితే చదివే ఓపిక ఆధునిక యంత్ర యుగంలో క్షణక్షణానికీ మారుతున్న సమాజంలోని పాఠకుడికి లేదు. అతడిని మొదటి వాక్యంలోనే ఉలిక్కిపడేలా చేయాలి. ఈ టెక్నిక్‌ను ప్రపంచ సాహిత్యంలో 'ఇన్ మీడియా రేస్' (×అ వీవఽఱఱు =వం) అంటారు. లాటిన్ భాషలో దీని అర్థం 'సంఘటనల మధ్యలో,' అని. పాత్రల గతాన్ని, వాతావరణాన్ని పేజీల కొద్దీ వర్ణించకుండా, నేరుగా సంఘర్షణ జరుగుతున్న ఒక ఉత్కంఠభరితమైన సన్నివేశంతో కథను మొదలుపెట్టి, నేపథ్యాన్ని నెమ్మదిగా ఫ్లాష్‌బ్యాక్‌ల ద్వారా కథనంలో ఇచ్చుకుంటూ పోవాలి. తెలుగులో ఈ శిల్పాన్ని సమర్థవంతంగా ప్రయోగించిన దిట్ట రాచకొండ విశ్వనాథశాస్త్రి. చట్టం, న్యాయస్థానాలు సామాన్యుడిని ఎలా వేధిస్తాయో చెప్పే ఆయన కథలు ఒక పెద్ద ఏక్షన్ దృశ్యంతోనో, తీవ్రమైన వాగ్వాదంతోనో పిడుగుపాటులా మొదలవుతాయి. కొడవటిగంటి కుటుంబరావు కథల ప్రారంభాలు కూడా పదునుగా ఉంటాయి. ఒక వస్తువు తాకట్టు పెట్టడం లాంటి మధ్యతరగతి జీవితాల్లోని ఆర్థిక ఇబ్బందులతోనో, లేక పోస్ట్‌మెన్ తెచ్చిన ఉత్తరం తేవడం తోనో మొదలవుతాయి. పాత్రల మామూలు దినచర్యను తలకిందులు చేసే ఈ ఉత్ప్రేరకం ఎంత బలంగా ఉంటే కథనం అంత వేగంగా పరిగెడుతుంది.

కథనంలో మానసిక సంఘర్షణను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన రచయితలలో చలం అగ్రగణ్యుడు. సామాజిక తిరుగుబాటుదారుడిగానే గాక, ఆధునిక తెలుగు కథకు మానసిక విశ్లేషణ అనే ఆయుధాన్ని అందించిన అద్భుతమైన కథా శిల్పి ఆయన. చలం కథల్లోని ప్లాట్ భౌతిక సంఘటనల చుట్టూ తిరగదు, ఆయన కథల్లో యుద్ధమంతా మనిషి మెదడులో, ముఖ్యంగా స్త్రీ అంతరంగంలో జరుగుతుంది. పితృస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసిన నకిలీ నైతికతకు, స్త్రీ సహజమైన శరీర, మానసిక అవసరాలకు మధ్య జరిగే ఘర్షణే ఆయన చాలా రచనల్లోని ప్లాట్. 'ఓ పువ్వు పూసింది' లాంటి కథల్లో ఉత్ప్రేరకం ఏమిటి? ఒక పల్లెటూరి వాతావరణంలో, తనలో మొగ్గతొడుగుతున్న యవ్వనాన్ని ఆ పాత్ర అర్థం చేసుకోవడం. ఇక్కడ పోరాటం అంతా సమాజం గీసిన గీతకు, ఆమెలో రగులుతున్న స్వేచ్ఛాకాంక్షకు మధ్యనే. కథనంలో మలుపులు భౌతికం కావు, మానసికం. వివాహ వ్యవస్థ వెనుక బానిసత్వాన్ని చలం అత్యంత పదునైన సంభాషణల ద్వారా ఆవిష్కరించారు. చలం రాసిన 'భార్య' కథలో కూడా పాత్రలు మాట్లాడుకునే మాటల్లో కన్నా, వాళ్ల మౌనంలో, వాళ్ల ప్రవర్తనలో దాగి ఉన్న సబ్‌టెక్స్ట్ బలంగా ఉంటుంది. భర్తకు భార్య మీద ఉన్నది ప్రేమా లేక యాజమాన్య హక్కా అన్న ప్రశ్నను పాఠకుడి ముందు విసురుతాడు చలం. కథనంలో విలన్ బయట ఎక్కడో కత్తులు పట్టుకుని ఉండడు, వ్యవస్థ రూపంలో, సాంప్రదాయం పేరుతో పాత్రల మనసుల్లోనే తిష్ట వేసుకుని ఉంటాడు. పాత్ర తనలోని భయాన్ని జయించి, ఆ అదృశ్య విలన్‌పై తిరుగుబాటు చేయడమే చలం కథాశిల్పపు పరాకాష్ఠ.

కథ ముందుకు సాగాలంటే సంభాషణలు కేవలం సమాచారాన్ని ఇచ్చేవిగా గాక, పాత్ర సామాజిక నేపథ్యాన్ని వెల్లడి చేసేవై ఉండాలి. సింగమనేని నారాయణ, మధురాంతకం రాజారాంల రాయలసీమ కథల్లోని పాత్రల భాష వాళ్ల మట్టి వాసనను మోసుకొస్తుంది. రాయలసీమ కరువు, రైతుల బతుకుపోరాటం వాళ్ల సంభాషణల్లోని వెటకారంలో కనిపిస్తుంది. వాళ్లు ఎదుటివాళ్లతో మాట్లాడుతున్నట్లే ఉంటూనే తమ ఖర్మను తాము తిట్టుకుంటారు. అలాగే కాళీపట్నం రామారావు కథ 'యజ్ఞం'లో అప్పలరాముడు మాట్లాడే మాటల్లో ఒక జీతగాడి నిస్సహాయత ఎంత ఉందో, గోపన్న మాటల్లో దొరల వ్యవస్థ మీద ఒక అగ్నిపర్వతం బద్దలయ్యే సూచన అంత బలంగా ఉంటుంది. సంభాషణల్లో ఎప్పుడూ ఒక వాగ్వాదం లేదా వైరుధ్యం ఉండాలి. ఇద్దరు పాత్రలు ఒకరితో ఒకరు ఎప్పుడూ ఏకీభవిస్తూనే ఉంటే అక్కడ నాటకీయత చనిపోతుంది.

అద్భుతమైన కథకుడు పాఠకుడి మెదడును శాసించగలడు. రచయిత సృష్టించే ప్రతి మలుపు, ప్రతి ఉత్కంఠ పాఠకుడి శరీరంలో కొన్ని రసాయన మార్పులను తీసుకురాగలదు. కథ ప్రారంభంలో సమస్య ఎదురవగానే పాఠకుడిలో పుట్టే ఆందోళన, పాత్ర కష్టాలు పడుతున్నప్పుడు పుట్టే సహానుభూతి, కథ చివర్లో సమస్య పరిష్కారమైనప్పుడు కలిగే తాత్విక ప్రశాంతత -- ఈ మూడింటిని బ్యాలెన్స్ చేయడమే గొప్ప రచయిత లక్షణం.

పాఠకుడు ఎక్కడ బోర్ ఫీల్ అవుతాడో రచయితకు తెలియాలి. ఉదాహరణకు, రచయిత కథలో పాత్రల బాధను చెప్పడానికి సుదీర్ఘమైన ఉపన్యాసాలు ఇస్తే పాఠకుడు విసుక్కుంటాడు. అదే ఆ పాత్ర నిశ్శబ్దంగా రాత్రి పూట ఎవరికీ కనపడకుండా కన్నీళ్లు తుడుచుకుంటున్న దృశ్యాన్ని ఒక వాక్యంలో చూపిస్తే, పాఠకుడు కదిలిపోతాడు. దీన్నే సిద్ధాంతపరంగా 'చూపించు, చెప్పొద్దు' అంటారు.

పాత్రకు ఒక బాహ్య లక్ష్యం ఉండొచ్చు. ఉదాహరణకు, ఒక అప్పు తీర్చడమో లేదా ఒక ఉద్యోగం సాధించడమో. కానీ కథనం ముగిసేసరికి, ఆ భౌతికమైన లక్ష్యం కంటే ముఖ్యమైన ఒక అంతర్గత అవసరాన్ని (ప్రేమ, ఆత్మగౌరవం లాంటివి) పాత్ర సాధించుకుంటుంది. ఇదే కథకు ఆత్మ.

ఔత్సాహిక సృజనకారులు, యువ రచయితలు ఈ నైపుణ్యాలను ఔపోసన పట్టాలి. కథ అనేది ఒక నిర్మాణ కళ. దానికి పునాదులు, గోడలు, అలంకరణ అన్నీ సరైన పాళ్లలో ఉండాలి. 'ఇన్ మీడియా రేస్' టెక్నిక్‌తో కథను వేగంగా ప్రారంభించి, బలమైన ప్రేరేపిత సంఘటనతో కథనాన్ని ఉరుకులు పెట్టించి, పాత్రల అంతర్గత, బాహ్య సంఘర్షణలతో ఉత్కంఠ రేపి, ఒక దార్శనికమైన ముగింపును ఇవ్వగలిగితే... ఆ కథ కాల పరీక్షను నిలిచి గెలుస్తుంది.

జీవితాన్ని ఎంత లోతుగా పరిశీలిస్తామో, కథా శిల్పం అంత పదును దేలుతుంది. సంఘటనల వెనుక ఉన్న కార్య కారణ సంబంధాలను విశ్లేషించే దృక్పథం, పాత్రల అంతరంగాన్ని ఆవిష్కరించే మనస్తత్వ విశ్లేషణ, పాఠకుడిని కట్టిపడేసే కథా వక్రరేఖ -- ఈ మూడూ సమపాళ్లలో కలిసినప్పుడు తెలుగు కథ ఖండాంతరాలు దాటి విశ్వసాహిత్య వేదిక మీద సగర్వంగా నిలబడుతుంది. రచయితలు కేవలం అక్షరాలను పేర్చే కార్మికులు కాదు, వారు సమాజపు అంతరంగాన్ని శోధించే దార్శనికులు!

ఎడిటర్ చైతన్య

భూసమస్య పరిష్కారానికి
రీసర్వే ఏకైక మార్గం

మొదటిపేజీ తరువాయి

వనపర్తిలో సోమవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , హౌసింగ్ అంశాలపై సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రంలో ధరణి చట్టం వలన ప్రజలకు కలిగిన అసౌర్యాలు,అవస్థలను రూపుమాపుతూ భూభారతి పోర్టల్ లో పేర్కొన్నవిధంగా భూధార్ కార్డులను అందించడమే ధ్యేయంగా ఈ ప్రజా ప్రభుత్వం సర్వే కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.

భూ భారతి కింద 70 రెవెన్యూ గ్రామాలను తొలి దశలో సర్వేకు ఎంపిక చేయగా, రాష్ట్రంలో నక్షాలు అందుబాటులో లేని సుమారు 413 రెవెన్యూ గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేసే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు.

భూ సర్వేను వేగవంతం చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను ప్రభుత్వం పెద్ద ఎత్తునసమకూర్చిందని మంత్రి తెలిపారు. తొలి దశలో కొనుగోలు చేసిన రోవర్లతో పాటు రెండో దశలోనూ అదనపు రోవర్లను సమకూర్చి, జిల్లాల వారీగా అవసరానికి అనుగుణంగా అందిస్తున్నామని చెప్పారు.

అలాగే వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సర్వేయర్లు ఎలాంటి రాజకీయ ప్రచారాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములై రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా సాగులో ఉన్నప్పటికీ సరైన టైటిల్ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల సమస్యలను కూడా గుర్తించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రికార్డుల్లోని లోపాలు, అబాది ఆస్తుల వివరాలు వంటి గ్రామీణ ప్రాంత సమస్యలకు సమగ్ర సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రికార్డులు, మ్యాపులను ఆధునీకరించడం భూ భారతి లక్ష్యమన్నారు. గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, అబాది ఆస్తులపై గతంలో విస్తీర్ణానికి సంబంధించిన స్పష్టమైన మ్యాపింగ్ లేకపోయిన సందర్భాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఇకపై సర్వే ద్వారా ఆ ఆస్తి ఎన్ని గజాల్లో ఉంది, దాని హద్దులు ఎక్కడున్నాయి అనే వివరాలను మ్యాప్‌తో సహా రికార్డుల్లో పొందుపరుస్తామని తెలిపారు. భూ భారతి చట్టం అబాది, వ్యవసాయేతర భూములకు ప్రత్యేక రికార్డులు నిర్వహించడం, వాటి మూలలను జియో-కోఆర్డినేట్లతో మ్యాప్ చేయడం కోసం నిబంధనలు కలిగి ఉందని వివరించారు.

ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలకు తావులేదు

భూ సమస్యల పరిష్కారంతో పాటు పేదల సొంతింటి కలను సాకారం చేయడంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను కూడా లక్ష్యబద్ధంగా పూర్తి చేస్తామని చెప్పారు. రెండో విడతలో నిర్మాణం ప్రారంభించే ఇళ్లలో గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పేదల ఇళ్లకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. "ఊరు గుడిసె లేని రాష్ట్రం" చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు.రెండో విడతలో అవకాశం రాని అర్హులైన పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆర్థిక పరిస్థితులు ఎన్ని సవాళ్లు ఎదురైనా మూడో విడత, నాలుగో విడతల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

రబీ జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ ప్రగతి

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్రమోహన్, ఐఏఎస్; వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి; ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, ఐఏఎస్‌తో పాటు వ్యవసాయ, ఉద్యానవన శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సదస్సులో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం స్వయంసమృద్ధి--పంటల వైవిధ్యీకరణ--ఉత్పత్తి వృద్ధి, సుస్థిర--వాతావరణ అనుకూల వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయం--మౌలిక సదుపాయాలు--రిస్క్ నిర్వహణ అనే మూడు ప్రధాన ఇతివృత్తాలపై రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించింది.

పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు ప్రోత్సాహం

రబీ 2026--27లో పప్పుధాన్యాల సాగును సుమారు లక్ష ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో 29,009 క్వింటాళ్ల ధృవీకరించిన విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. శనగ సాగు విస్తీర్ణాన్ని 15 శాతం, పెసర, మినుము సాగును చెరో 5 శాతం పెంచేలా కార్యాచరణ రూపొందించారు. జాతీయ వంటనూనెల మిషన్--నూనెగింజల కింద రబీలో 20,490 హెక్టార్లలో సాగుకు 28,680 క్వింటాళ్ల విత్తనాలను విలువ గొలుసు క్లస్టర్ల ద్వారా పంపిణీ చేయనున్నారు. గత ఏడాది ఈ కార్యక్రమం ద్వారా 40,939 మంది రైతులు లబ్ధి పొందారు. రబీ 2026--27లో 78.73 లక్షల ఎకరాల సాగుకు 18.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా, 20.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణలో తెలంగాణ అనుసరిస్తున్న చర్యలను కూడా సదస్సులో వివరించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు పీడీ చట్టాన్ని వినియోగించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. సాథి పోర్టల్ అమలులో భాగంగా విత్తన సంచులకు క్యూఆర్ కోడ్ ట్యాగింగ్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

సహజ వ్యవసాయం,
వాతావరణ అనుకూలతకు ప్రాధాన్యం

సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కింద రాష్ట్రంలో 617 క్లస్టర్లలో 77,125 మంది రైతులు భాగస్వాములయ్యారని అధికారులు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణను మరింత విస్తరించేందుకు 2026--27లో రూ.147.91 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 15 నాటికి డీబీటీ పోర్టల్‌లో రాష్ట్రాన్ని చేర్చే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రైతుల ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అనుసంధానం కల్పించే దిశగా రాష్ట్రంలో 617 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు) ఏర్పాటయ్యాయని తెలిపారు. మద్దతు ధర సేకరణలో పీఏసీఎస్‌లతో సమానంగా ఎఫ్‌పీఓలకు అవకాశం కల్పిస్తూ జీవో ఆర్టీ నం.390 జారీ చేసినట్లు వివరించారు.

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కింద నారాయణపేట, జోగులాంబ గద్వాల, జనగామ, నాగర్‌కర్నూల్ జిల్లాలు ఎంపికైనట్లు సదస్సు దృష్టికి తీసుకువచ్చారు.

డిజిటల్ వ్యవసాయంలో కీలక పురోగతి

డిజిటల్ వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో రాష్ట్రం సాధించిన పురోగతిని కూడా అధికారులు వివరించారు. రైతు రిజిస్ట్రీలో ఇప్పటివరకు 52.33 లక్షల రైతు ఐడీలు, అంటే 89 శాతం నమోదు పూర్తయిందని, 1.51 కోట్ల భూ కమతాలను రైతు రిజిస్ట్రీతో అనుసంధానించినట్లు తెలిపారు. మిగిలిన ప్రక్రియను 2026 డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఎరువుల సరఫరా, విక్రయాల పర్యవేక్షణలో పారదర్శకతను పెంచేందుకు రూపొందించిన ఫెర్టిలైజర్ సేల్స్ ఫ్రేమ్‌వర్క్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్‌ను సెప్టెంబర్ 2 నాటికి రాష్ట్రంలోని మొత్తం 32 జిల్లాల్లో అమలు చేసినట్లు తెలిపారు. గోవా తర్వాత దేశంలో పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను అమలు చేసిన రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని వివరించారు.

రబీ 2026--27 డిజిటల్ పంటల సర్వేను 10,460 గ్రామాల్లో చేపట్టి, 2027 మార్చి 31 నాటికి పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

రైతులకు రుణ సౌకర్యం, కేంద్ర సహకారంపై దృష్టి

రైతులకు సకాలంలో పంట రుణాలు అందేలా కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) సంతృప్తీకరణ కార్యక్రమాలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ కార్యక్రమాలు, డిజిటల్ వ్యవస్థలు, విత్తన భద్రత, సహజ వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాల్లో సాధించిన పురోగతిని కేంద్ర వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సాంకేతిక సహకారం, మార్గదర్శకత్వాన్ని కేంద్రం నుంచి కోరినట్లు అధికారులు వెల్లడించారు.

విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశామని, టాటా గ్రూప్స్ తో ఒప్పందం చేసుకుని ఏటీసీలో శిక్షణ అందిస్తున్నాం
వివరించారు. భవిష్యత్ లో బ్లూకాలర్ జాబ్స్ కు ఎక్కువ డిమాండ్ ఉంటుందని తెలిపారు. జపాన్, జర్మనీ, సౌత్ కొరియాలో అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అందుకే జర్మనీ, జపనీస్ భాషలను నేర్చుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చు అని రేవంత్ అన్నారు. గుజరాత్ సీఎం గా ఉన్నప్పుడు అభివృద్ధి విషయంలో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని గుర్తు చేశారు. కానీ ప్రధాని మోదీ తెలంగాణ అభివృద్ధికి సహకరించడం లేదన్నారు.

రీజనల్ రింగ్ రోడ్డుకు టెండర్లు పిలిచే సమయానికి కేంద్రం అనుమతులను అడ్డుకుందన్నారు. ఇది నార్త్ వర్సెస్ సౌత్ కాదు.. ఇది గుజరాత్ వర్సెస్ మొత్తం దేశం అన్నట్లుగా ఉందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఉత్తర్ ప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మోదీ... నిధులు మాత్రం గుజరాత్ కు తరలించుకు వెళుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. డీలిమిటేషన్ విషయంలో జనాభాప్రాతిపదికన సీట్లు పెంచితే పెద్ద రాష్ట్రాలకు ఎక్కువ మేలు జరుగుతుంది. చిన్న రాష్ట్రాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మేం హరహర మహాదేవ్ అని అంటే బీజేపీకి నచ్చడంలేదని, వారు జై శ్రీరామ్ అనడానికే మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.

మేం పేదల వైపు ఉంటే బీజేపీ సంపన్నుల వైపు ఉందని తెలిపారు. పేదల ఓటు హక్కును తొలగించడానికే సర్ ను తీసుకొచ్చారు. బ్రిటిషర్స్ సైమన్ కమిషన్ తీసుకొచ్చినట్లుగా మోదీ ఎలక్షన్ కమిషన్ ను ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. 2029 ఎన్నికల కోసం దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారన్నారు. దేశంలో జనాభా తగ్గకుండా ఓట్లు మాత్రమే ఎలా తగ్గుతాయి?

అని ప్రశ్నించారు. తనకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లు తొలగించాలని మోదీ ప్రయత్నిస్తున్నారని సీఎం అన్నారు. మొత్తం దేశంలో 20 కోట్ల ఓట్లు తొలగించాలని చూస్తున్నారని వివరించారు.

మొత్తం అధికారాలు ఢిల్లీలో ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ కు ఇచ్చారని.. మరి బి ఎల్ఏ, బీఎల్వో లు లు, కలెక్టర్స్ ఎందుకు అని ప్రశ్నించారు. సైమన్ గో బ్యాక్ అని నినదించి దేశమంతా ఏకమైనట్లు.. సర్ గో బ్యాక్ అని నినదిస్తూ దేశమంతా ఏకం కావలసిన సమయం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బాలమాయదేవి, ఎంజేపీ సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, పద్మ, ఇందిరా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం మాట్లాడుతూ, ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ నిధులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకే (డీబీటీ పద్ధతి ద్వారా) జమ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ నూతన విధానం ద్వారా ఇప్పటివరకు 1,30,000 మంది విద్యార్థులకు ?450 కోట్ల నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం ఏ నెలకు ఆ నెల ఖచ్చితంగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయాలని అధికారులను ఆదేశించారు.

60 కోట్లతో 'కాటమయ్య రక్షణ కవచాలు'

గీత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'కాటమయ్య రక్షణ కవచాలు' పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్స్ మంజూరు కాగా, ఇప్పటికే 40 వేల కిట్లను అందించినట్లు వివరించారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికి కూడా శిక్షణ పూర్తయ్యాక కాటమయ్య రక్షణ కవచం కిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ పథకం కోసం మొత్తం ?60 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

నవంబర్‌లో 'రాజీవ్ యువ వికాసం'

రాష్ట్రంలోని బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉన్నతి కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని నవంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అధికారులను సూచించారు. ఎంజేపీ (మహాత్మా జ్యోతిబా ఫూలే) గురుకులాల్లో ఉన్న పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. గురుకుల విద్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేయగా, ఆ అంశాన్ని పరిశీలిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద మొదటి, రెండవ విడతల (ఇన్‌స్టాల్‌మెంట్స్) రూపంలో 180 మంది విద్యార్థులకు ?18 కోట్ల 40 లక్షల నిధులను విడుదల చేశామని చెప్పారు. అర్హులైన విద్యార్థులందరికీ అవకాశం కల్పించేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

భారత కోస్ట్‌గార్డ్ సాహసం.. సముద్రంలో తప్పిన భారీ ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

దీంతో అప్రమత్తమైన సిబ్బంది.. అత్యవసర సాయం కోరుతూ భారత కోస్ట్‌గార్డ్‌ను సంప్రదించారు.

ఆన్‌లైన్‌లో చిన్నారుల అసభ్య కంటెంట్.. 15 వేల నంబర్లు బ్లాక్

స్పందించిన ఐసీజీ వెంటనే ఐసీజీఎస్ విశ్వాస్ట్ అనే నౌకను ఘటనా స్థలానికి పంపించింది. కోస్ట్‌గార్డ్‌కు చెందిన ప్రత్యేక బృందం.. క్లిష్టమైన పరిస్థితుల్లోనే ఆ నౌకలోకి ప్రవేశించింది. అధునాతన పరికరాలను ఉపయోగించి.. నీటిని తోడేయడంతోపాటు లీకేజీని అరికట్టింది

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం సెప్టెంబర్ 29,2026

రబీ జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ ప్రగతి

విత్తనాల లభ్యత, సహజ వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయంలో రాష్ట్ర పురోగతిని వివరించిన అధికారులు

హైదరాబాద్ సెప్టెంబర్ 28: జన తెలంగాణ

రబీ 2026--27 సీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణను జాతీయ స్థాయిలో ప్రదర్శించింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని పూసా ఎన్ఏఎస్‌సీ కాంప్లెక్స్‌లోని భారతరత్న సి. సుబ్రమణ్యం ఆడిటోరియంలో సెప్టెంబర్ 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్న రబీ 2026 జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ అధికారులు రాష్ట్ర ప్రగతిని వివరించారు.వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ డ వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సురేంద్రమోహన్, ఐఏఎస్; వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి; ఉద్యానవన శాఖ సంచాలకులు శ్రీమతి యాస్మిన్ భాష, ఐఏఎస్‌తో పాటు వ్యవసాయ, ఉద్యానవన శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సదస్సులో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రం స్వయంసమృద్ధి--పంటల వైవిధ్యీకరణ--ఉత్పత్తి వృద్ధి, సుస్థిర--వాతావరణ అనుకూల వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయం--మౌలిక సదుపాయాలు--రిస్క్ నిర్వహణ అనే మూడు ప్రధాన ఇతివృత్తాలపై రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించింది.

పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు ప్రోత్సాహం

రబీ 2026--27లో పప్పుధాన్యాల సాగును సుమారు లక్ష ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో 29,009 క్వింటాళ్ల ధృవీకరించిన విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. శనగ సాగు విస్తీర్ణాన్ని 15 శాతం, పెసర, మినుము సాగును చెరో 5 శాతం పెంచేలా కార్యాచరణ రూపొందించారు.

జాతీయ వంటనూనెల మిషన్--నూనెగింజల కింద రబీలో 20,490 హెక్టార్లలో సాగుకు 28,680 క్వింటాళ్ల విత్తనాలను విలువ గొలుసు క్లస్టర్ల ద్వారా పంపిణీ చేయనున్నారు. గత ఏడాది ఈ కార్యక్రమం ద్వారా 40,939 మంది రైతులు లబ్ధి పొందారు.

రబీ 2026--27లో 78.73 లక్షల ఎకరాల సాగుకు 18.78



లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా, 20.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

నకిలీ విత్తనాల నియంత్రణలో తెలంగాణ అనుసరిస్తున్న చర్యలను కూడా సదస్సులో వివరించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు పీడీ చట్టాన్ని వినియోగించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. సాథి పోర్టల్ అమలులో భాగంగా విత్తన సంచులకు క్యూఆర్ కోడ్ ట్యాగింగ్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

సహజ వ్యవసాయం, వాతావరణ అనుకూలతకు ప్రాధాన్యం

సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కింద రాష్ట్రంలో 617 క్లస్టర్లలో 77,125 మంది రైతులు భాగస్వాములయ్యారని అధికారులు తెలిపారు.

వ్యవసాయ యాంత్రీకరణను మరింత విస్తరించేందుకు 2026--27లో రూ.147.91 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 15 నాటికి డీబీటీ పోర్టల్‌లో రాష్ట్రాన్ని చేర్చే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

రైతుల ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అనుసంధానం కల్పించే దిశగా రాష్ట్రంలో 617 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు) ఏర్పాటయ్యాయని తెలిపారు. మద్దతు ధర సేకరణలో పీఏసీఎస్‌లతో సమానంగా ఎఫ్‌పీఓలకు అవకాశం కల్పిస్తూ జీవో ఆర్టీ నం.390 జారీ చేసినట్లు వివరించారు.

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కింద నారాయణపేట, జోగులాంబ గద్వాల, జనగామ, నాగర్‌కర్నూల్ జిల్లాలు ఎంపికైనట్లు సదస్సు దృష్టికి తీసుకువచ్చారు.

డిజిటల్ వ్యవసాయంలో కీలక పురోగతి

డిజిటల్ వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో రాష్ట్రం సాధించిన పురోగతిని కూడా అధికారులు వివరించారు. రైతు రిజిస్ట్రీలో ఇప్పటివరకు 52.33 లక్షల రైతు ఐడీలు, అంటే 89 శాతం నమోదు పూర్తయిందని, 1.51 కోట్ల భూ కమతాలను రైతు రిజిస్ట్రీతో అనుసంధానించినట్లు తెలిపారు. మిగిలిన ప్రక్రియను 2026 డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఎరువుల సరఫరా, విక్రయాల పర్యవేక్షణలో పారదర్శకతను పెంచేందుకు రూపొందించిన ఫెర్టిలైజర్ సేల్స్ ఫ్రేమ్‌వర్క్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్‌ను సెప్టెంబర్ 2 నాటికి రాష్ట్రంలోని మొత్తం 32 జిల్లాల్లో అమలు చేసినట్లు తెలిపారు. గోవా తర్వాత దేశంలో పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను అమలు చేసిన రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని వివరించారు.

రబీ 2026--27 డిజిటల్ పంటల సర్వేను 10,460 గ్రామాల్లో చేపట్టి, 2027 మార్చి 31 నాటికి పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

రైతులకు రుణ సౌకర్యం, కేంద్ర సహకారంపై దృష్టి

రైతులకు సకాలంలో పంట రుణాలు అందేలా కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) సంతృప్తీకరణ కార్యక్రమాలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ కార్యక్రమాలు, డిజిటల్ వ్యవస్థలు, విత్తన భద్రత, సహజ వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాల్లో సాధించిన పురోగతిని కేంద్ర వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సాంకేతిక సహకారం, మార్గదర్శకత్వాన్ని కేంద్రం నుంచి కోరినట్లు అధికారులు వెల్లడించారు.

పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

రైతుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ కేంద్రం కీలక చర్యలు: కోదండరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 28, జన తెలంగాణ

పారాక్వాట్ డైక్లోరైడ్ (గ్రుతీుినబుఖ్ ణఱఎఫ్తశ్రీశీతీఱనవ)పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాన్ని తెలంగాణ వ్యవసాయ ఉ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి స్వాగతించారు. మానవులు, జంతువులకు పారాక్వాట్ డైక్లోరైడ్ వినియోగం ప్రమాదకరమని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చే అంశంగా ఆయన అభివర్ణించారు.కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గెజిట్ ఉత్తర్వుల ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్‌కు కొత్త రిజిస్ట్రేషన్లు ఇవ్వడంపై నిషేధం విధించింది. ఇప్పటికే మంజూరైన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు కూడా రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఇప్పటికే మంజూరైన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను వెనక్కి తీసుకునేలా రిజిస్ట్రేషన్ కమిటీకి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వడంలో ఎవరైనా విఫలమైతే, చట్ట నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.“రైతుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రాధాన్యత కలిగినది. పారాక్వాట్ డైక్లోరైడ్ వంటి ప్రమాదకరమైన కలుపు మందుల విషయంలో రైతులకు అవగాహన కల్పించడం, సురక్షితమైన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం అవసరం” అని కోదండరెడ్డి అన్నారు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పారాక్వాట్ డైక్లోరైడ్ వినియోగం మానవులు, జంతువులకు ప్రమాదాన్ని కలిగిస్తుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్రాల్లో ఉత్తర్వుల అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కేంద్రం సూచించింది.తెలంగాణలోనూ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను సమర్థవంతంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ ఉ రైతు సంక్షేమ కమిషన్ సూచించింది. రాష్ట్రంలో పారాక్వాట్ డైక్లోరైడ్‌కు సంబంధించి ప్రస్తుతం ఉన్న పరిస్థితి, అందుబాటులో ఉన్న నిల్వలు, కేంద్ర ఉత్తర్వుల అమలుకు తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషన్ కోరింది.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు..

కరీంనగర్ సెప్టెంబర్ 28 జన తెలంగాణ



భారత దేశ విప్లవ వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 120 వ జయంతి వేడుకలను కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ చిన్నతనంలోనే స్వాతంత్ర పోరాటలకు ఆకర్షితుడై బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ధీశాలి అని కొనియాడారు.జయంతి వేడుకల కార్యక్రమంలో న్యాయవాదులు కుసుంబ కృష్ణారావ్,శ్రవణ్ కుమార్, మహేందర్ రెడ్డి,బీమా సాహెబ్,జనరల్ సెక్రెటరీ సిహెచ్ కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి సుంకె దేవకిషన్,సాంస్కృతిక, క్రీడల కార్యదర్శి బెజ్జంకి శ్రీకాంత్,సీనియర్ ఈసీ చెల్లోజు భూమాచారి,మదన్ మోహన్, అనురాధ, జూనియర్ ఈసి శాంతి కుమార్, లతో పాటుగా సీనియర్, జూనియర్ మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో ఘనంగా ‘శాతవాహన గ్రామీణ సంత’ ప్రారంభం..

స్వదేశీ ఉత్పత్తులు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా 40 స్టాల్స్‌తో ఏర్పాటు

కరీంనగర్ సెప్టెంబర్ 28 జన తెలంగాణ



స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ , ఆరోగ్య రక్షణే ధ్యేయంగా సోమవారం రోజున కరీంనగర్ పట్టణంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో ‘శాతవాహన గ్రామీణ సంత’ ఘనంగా ప్రారంభమైంది. గ్రామ భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ గ్రామీణ సంత నగర ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోంది.ఈ ప్రదర్శనలో వివిధ రకాల గ్రామీణ ఉత్పత్తులతో కూడిన మొత్తం 40 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. చేనేత వస్త్రాలు, సేంద్రియ (ఆర్గానిక్) ఆహార పదార్థాలు, మట్టి పాత్రలు, హస్తకళలు, మూలికా ఆరోగ్య ఉత్పత్తులు ఈ సంతలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా, ప్రధాన వక్త గా హాజరైన జిల్లా సీనియర్ సిటిజన్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల కేశవరెడ్డి, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ విక్రమ్ సింగ్ ఠాకూర్ లు మాట్లాడుతూ దేశీయ ఉత్పత్తులను ఆదరించడం ద్వారా స్థానిక చేతివృత్తుల వారికి, గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు..నేటి ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో రసాయనాలకు దూరంగా ఉంటూ, ప్రకృతి సిద్ధమైన స్వదేశీ వస్తువులను వాడటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం, పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ఇలాంటి పర్యావరణ హిత ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

ఈ గ్రామీణ సంత కరీంనగర్ ప్రజలకు నూతన అనుభూతిని పంచుతుందని, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేసి గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ సంయోజక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి , సహకార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ శంకరయ్య , గ్రామ భారతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ గాలి పెల్లి నాగేశ్వర్ , ప్రధాన కార్యదర్శి కూర్మాచలం మునిందర్ , ఉపాధ్యక్షులు క్యాస మధు , కార్యదర్శి గొల్లె తిరుపతి శివనాథుల స్వప్న , గ్రామ వికాస్ జిల్లా సంయోజక్ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు

2029 ఎన్నికల్లోగా మంగళగిరిలో ప్రతి గడపకు తాగునీటి కనెక్షన్!

- **భూగర్భ డ్రైనేజి, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్ కూడా పూర్తి చేస్తాం**
- **వచ్చే ఏడాది వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి**
- **మూడో విడత పట్టాల పంపిణీలో మంత్రి నారా లోకేష్**



మంగళగిరిలో 2029 ఎన్నికల లోపు ప్రతి గడపకి తాగునీటి కనెక్షన్, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్, భూగర్భ డ్రైనేజి పూర్తిచేసే బాధ్యత నేను తీసుకుంటా, ఆనాడు ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నానని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి రీశ్రీనివాస కన్వెన్షన్స్ లో మన ఇల్లు -- మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా 372మందికి శాశ్వత పట్టాలు, పిఎంఎవై మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రి ఇక్కడ ప్రజల దశాబ్దాల కల. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎవ్వరూ ఊహించని రీతిలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వచ్చే సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రజలకి అంకితం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. మహానాడు కట్టకి రిటైనింగ్ వాల్, భూగర్భ డ్రైనేజి, తాగునీటి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం కావాలని ఎన్నికల సమయంలో అడిగారు. వాటిని ప్రణాళికా బద్ధంగా చేపట్టి, పూర్తి చేస్తాం అని చెప్పారు

రూ.2వేల కోట్ల ఆస్తి పంపిణీ చేశాం

2019 ఎన్నికల సమయంలో అనేకమంది నాయకులు మంగళగిరి ప్రజల ఇంటిపట్టాల సమస్యపై హామీ ఇవ్వాలని నన్ను కోరారు. ఆనాడు సమస్య అర్థం కాకపోవడంతో నేను హామీ ఇవ్వలేకపోయా. గత ఎన్నికల్లో గడపగడపకు వచ్చినపుడు దశాబ్దాలుగా ఇక్కడే జీవిస్తున్న వారితో మాట్లాడాక సమస్య అర్థమైంది. సొంత ఇల్లు ఒక ఎమోషన్. కుటుంబమంతా చెమటోడ్చి కష్టపడి ఇల్లు కట్టుకున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు ఆ ఇల్లు మీది కాదు, రేపు మాపో ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని ప్రతిక్షణం భయపెట్టే పరిస్థితి ఆనాడు ఉండేది. దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే ఆనాడు నేను హామీ ఇచ్చారు. మూడోవిడత సుమారు 400 మందికి శాశ్వత పట్టాలు కల్పిస్తున్నది మీ కూటమి ప్రభుత్వం అని మంత్రి తెలిపారు.బట్టలు పెట్టి పసుపు,కుంకుమలతో పట్టాలు ఇస్తానని ఆనాడు ఇచ్చిన హామీ ఈరోజు నిలబెట్టుకుంటున్నా. మొదటి విడతలో 3,002, రెండోవిడతలో 2,670, మూడోవిడతలో 388 పట్టాలు కలిపి మొత్తం సుమారు రూ.2వేల కోట్ల విలువ ఆస్తికి ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించింది ప్రజాప్రభుత్వం.

రాష్ట్రానికి దిక్సూచిగా మంగళగిరి మోడల్

మంగళగిరి మొదటిపెట్టిన ప్రక్రియ ఈరోజు యావత్ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోంది. మంగళగిరిలో పట్టాల సమస్యను నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినపుడు ఆంధ్రప్రదేశ్ లో ఈ సమస్య ఎక్కడున్నా పరిష్కరించాల్సి ఉందని ఆయన నాతో చెప్పారు. అధికారులు, నాయకుల కనీసం ఒక్క గ్లాసు మంచినీరు కూడా తీసుకోకుండా ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మేమంతా ఒక పట్టుదల, కమిట్ మెంట్ తో పనిచేస్తున్నాం. మంగళగిరిలో వేసిన పునాది ఆంధ్ర రాష్ట్రానికి దిక్సూచిగా మారింది. ఇటీవల విశాఖపట్నంలో 29వేల పట్టాలను ప్రజాప్రభుత్వం ప్రజలకు అందించింది. త్వరలో విజయవాడలో కూడా మరో 24వేలమందికి అందించబోతోంది. ఇది గౌరవ ముఖ్యమంత్రి గారికి పేదల పట్ల ఉన్న కమిట్ మెంట్.

దేశంలోనే ఆదర్శంగా నిడమర్రు స్కూలు

ఇంకో పక్కన విద్యాశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చా. కానీ సొంత నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఏదోఒకటి చేయాలన్న ఉద్దేశంతో నిడమర్రు స్కూలును భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తీర్చిదిద్దటం జరిగింది. మొన్న మంగళగిరిలో ఒక కార్యక్రమానికి వెళితే నిడమర్రు స్కూలులో వారి బిడ్డకు సీటు కావాలని నాతో గొడవపడింది. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ మంగళగిరి నుంచే మొదలైంది..

నాపై ఉంచిన నమ్మకానికి రుణం తీర్చుకుంటా

మంగళగిరి ప్రజలకి అన్ని రకాలుగా అండగా నిలబడాలి, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. 2019-24లో సొంత నిధులు ఖర్చుపెట్టి మంగళగిరి ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశా. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ పనులు మేము ఆపలేదు. ఇంకా మెరుగ్గా ముందుకు తీసుకెళ్తున్నాం. మీరు నాపై ఉంచిన నమ్మకానికి మీ రుణం తీర్చుకుంటున్నా. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ్, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, రూరల్ అధ్యక్షుడు దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

28 నాన్ డ్యూటీ లిక్కర్ పట్టివేత..



హైదరాబాద్ సెప్టెంబర్ 28 జన తెలంగాణ

గ్రేటర్ హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ టీం రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్ట్ సమీపములో వాహనాల తనిఖీ చేపట్టారు.

ఎలాంటి అనుమతులు లేకుండా నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను తెలంగాణకు తీసుకు వస్తున్న సందర్భంగా 28 మద్యం బాటిల్లను పట్టుకున్నారు.

మద్యం బాటిల్లను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు హైదరాబాద్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ డి శ్రీనివాస్ తెలిపారు.

77 ఎన్ డి పి ఎల్ మద్యం బాటిళ్ల పట్టివేత..

హైదరాబాద్ సెప్టెంబర్ 28 జన తెలంగాణ



ఎయిర్పోర్ట్ సమీపంలో ఉన్న పహాడ్ షరీఫ్ వద్ద ఎయిర్ పోర్టు నుంచి గోవా ఢిల్లీ ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న కారులను ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సి అండ్ డి టీముల సీఐలు వెంకటేశ్వర్లు, నాగరాజు సిబ్బంది కలిసి వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ గా తెలంగాణకి తీసుకు వస్తున్న 77 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం బాటిల్లను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐలు తెలిపారు .

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం సెప్టెంబర్ 29,2026

పిల్లల్లో 'చదువు' తగ్గుతోంది!

హెచ్చరిస్తున్న పీసా నివేదిక



ప్రపంచవ్యాప్తంగా సాంకేతికంగా చోటుచేసుకుంటున్న పరిణామాల్ని చూస్తే పిల్లల చదువుల్లోనూ అంతే పురోగతి ఉంటోందని భావించడం సహజం. కానీ ప్రోగ్రామ్ ఫర్ ఇంటర్నేషనల్ స్టూడెంట్ అసెస్‌మెంట్(పీసా) తాజా నివేదిక అందుకు భిన్నమైన విషయాల్ని చెబుతోంది. పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందీ నివేదిక. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్(ఓఈసీడీ) పరిధిలోని 91 దేశాలకు చెందిన 7,60,000 మంది విద్యార్థులపై పీసా అధ్యయనం చేసింది. వీరంతా 15 ఏళ్లవారే. మూడేళ్లకోసారి నిర్వహించే అధ్యయనం నివేదికను తాజాగా వెలువరించారు. నివేదిక ఏం చెబుతోందంటే...

చదవలేకపోతున్నారు...

సైన్స్, గణితం, చదవడం... ఈ విభాగాల్లో ప్రతి అయిదుగురిలో ఒకరు నిర్దేశిత స్థాయికంటే తక్కువ సామర్థ్యంతో ఉన్నారు. అన్ని నైపుణ్యాల్లోకీ చదవడమనేది అమ్మలాంటిది. దీన్లో సామర్థ్యలేమి మొత్తంగా చదువుల్లో వెనకబాటుకు దారితీస్తుంది. వేగంగా చదువుతూ తొందరగా జవాబు చెప్పే ప్రయత్నంలో, తప్పులు చేసేవాళ్ల సంఖ్య పెరుగుతోంది. 2018-25 మధ్య వీళ్ల సంఖ్య 7 నుంచి 11 శాతానికి పెరిగింది. ఆర్థికంగా ఉన్నతమైన కుటుంబాల్లోని పిల్లల్లో ఈ లోపం ఇంకా ఎక్కువగా ఉంది. ఏఐ యుగంలో సాంకేతికతను సులభంగా అర్థం చేసుకోవడానికి, తెలివిగా ఉపయోగించడానికి నిదానంగా చదవడం ఒక అవసరం.

కొసమెరుపు: మనదేశం ఓఈసీడీలో భాగం కాదు. సాంకేతికత వినియోగంలో మనం ప్రపంచంకంటే ముందే ఉన్నాం. కానీ మన దగ్గర పరిస్థితులూ ఈ నివేదికకు భిన్నంగా ఏమీ లేవు.

ఏఐకి రెండువైపులా పదును...

అదే సమయంలో కంప్యూటర్ సంబంధ సాధనాల వినియోగంలో మూడింట రెండొంతులు మెరుగ్గా ఉన్నారు. ఏఐ, డిజిటల్ సాధనాల్ని కేవలం నిర్దేశించిన పనికే వాడాలంటోందీ నివేదిక. అది కూడా మితంగా. ఈ సాధనాల్ని అవసరానికి మించి, స్కూల్లో కాలక్షేపానికి ఉపయోగించే వాళ్లలో మొత్తంగా నేర్చుకునే సామర్థ్యం తక్కువగా ఉన్నట్టు చెబుతోంది.

అసైన్‌మెంట్లు రాయడానికి ఏఐని ఉపయోగించిన వాళ్లకంటే.. వాడని వాళ్లే చదువుల్లో మెరుగ్గా రాణిస్తున్నారట. ఏఐ వినియోగంలో సరైన మార్గనిర్దేశం ఉన్నవాళ్లు మాత్రం సరిగ్గా ఉపయోగించుకుంటున్నారట.



ఏఐ యుగంలో అత్యంత ముఖ్యమైన నైపుణ్యాలు టీనేజర్లలో తక్కువగా ఉన్నట్టు గుర్తించారు. వాటిలో విమర్శనాత్మకమైన విశ్లేషణ ఒకటి.

చదువుతోనే మెరుగు...

మొత్తంగా పిల్లల్లో క్లిష్టమైన పాఠ్యపుస్తకాలు చదివే స్థాయి... వాళ్లు చదువుతున్న తరగతికంటే రెండేళ్లు వెనక్కి ఉంది. 'పిల్లల్లో నేర్చుకునే సామర్థ్యం మెరుగవ్వాలంటే... వాళ్లకు కుదురుగా కూర్చొని నిదానంగా చదవడం అలవాటు కావాలి. ఇందుకు కాల్పనిక సాహిత్యం, ప్రింట్ మ్యాగజైన్లూ, పత్రికల్ని అలవాటు చేయడం మేలు. ఆటలు ఆడకుండా చూస్తుంటే ఫిట్‌నెస్ ఎలా సొంతం కాదో, అదే విధంగా కాగిత రూపంలో కాకుండా డిజిటల్ వేదికల్లో చదవడంవల్ల విషయం లోతుగా అర్థం కాదు' అంటారు ఓఈసీడీ డైరెక్టర్(ఎడ్యుకేషన్, స్కిల్స్) ఆండ్రియాస్ ష్లెషర్. నెమ్మదిగా, ఎక్కువ పేజీలుండే పుస్తకాల్ని చదవడం... ఈ అలవాటున్నవాళ్లు చదువుల్లో మెరుగ్గా రాణిస్తున్నట్లు దీర్ఘకాల 'పీసా' పరిశోధన చెబుతోంది. మెదడులో సంక్లిష్టమైన సమాచారాన్ని భద్రపరిచే అలవాటే దీనికి కారణమట.

ఆన్‌లైన్‌లో చిన్నారుల అసభ్య కంటెంట్.. 15 వేల నంబర్లు బ్లాక్



: చిన్నారుల లైంగిక కంటెంట్ ను ఆన్‌లైన్‌లో వ్యాప్తి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు రాజస్థాన్ పోలీసులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే సోమవారం 15,326 మొబైల్ నంబర్లు, దాదాపు 7800 వెబ్ లింకులు, సోషల్ మీడియా ప్రొఫైళ్లు, 100 ఎలక్ట్రానిక్ డివైజ్‌లను బ్లాక్ చేశారు. బాలల అసభ్య కంటెంట్ వ్యాప్తికి సంబంధించి భారీగా ఫిర్యాదులు అందుతున్న క్రమంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సైబర్ క్రైమ్ (జఎఎవతీ జతీఅఎవ) అదనపు డీజీపీ వీకే సింగ్ వెల్లడించారు. వాటిని పరిశీలించి నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.

ఈ కేటుగాళ్లు పలు యాప్‌లలో రహస్య గ్రూపులు, ఛానళ్లు ఏర్పాటు చేసి చిన్నారుల అసభ్య కంటెంట్‌ను విపరీతంగా షేర్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వాటిల్లో గుర్తుతెలియని వారితో పరిచయాలు పెంచుకుని.. ఆ తర్వాత వారు సూచించే యాప్‌లలోకి రావాలని సూచిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి కంటెంట్ కనిపిస్తే డౌన్‌లోడ్ చేయడం, ఇతరులకు షేర్ చేయడం చేయకూడదని సూచించారు. వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు.

ఎప్పుడో కాదు.. ఇప్పుడే చేసేయండి!



మనసుకు నచ్చిన అభిరుచులు పాటించాలనుకుంటారు చాలామంది. కానీ అందుకు తగిన సమయం దొరక్క వాటిని వాయిదా వేస్తుంటారు. ఒకవేళ దొరికినా 'మరోసారి చేద్దాంలే..' అనుకుంటారు. అయితే ఏదో ఒక రోజు కాదు.. ఈ రోజే చేసేయాలంటోంది బాలీవుడ్ నటి కృతీ సనన్. మనసుకు నచ్చిన అభిరుచులు పాటించాలనుకుంటారు చాలామంది. కానీ అందుకు తగిన సమయం దొరక్క వాటిని వాయిదా వేస్తుంటారు. ఒకవేళ దొరికినా 'మరోసారి చేద్దాంలే..' అనుకుంటారు. అయితే ఏదో ఒక రోజు కాదు.. ఈ రోజే చేసేయాలంటోంది బాలీవుడ్ నటి కృతీ సనన్. ఈ క్రమంలో ఇటీవల తనకెంతో ఇష్టమైన పాటరీని ప్రయత్నిస్తూ రిలాక్సైందట. ఈ ఫొటోలు, వీడియోల్ని ఇన్‌స్టాలో పంచుకుంటూ 'కొత్త నైపుణ్యం నేర్చుకోవడంలో ఉన్న ఆనందమే వేరు..' అంటూ మురిసిపోయింది. ఈ నేపథ్యంలో పాటరీ వల్ల శారీరకంగా, మానసికంగా కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం రండి..

వాయిదా వేయకండి!

వ్యక్తిగతంగానైనా, వృత్తిపరంగానైనా కొత్త విషయాలు, నైపుణ్యాలు నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతుంటుంది అందాల తార కృతి. ఈ క్రమంలోనే వాటికి సంబంధించిన విశేషాల్ని సోషల్ మీడియా వేదికగా ఫ్యాన్స్‌తో పంచుకుంటూ మురిసిపోతుంటుంది. ఇటీవల అలాంటి ప్రయత్నమే చేసిందీ ముద్దుగుమ్మ. పాటరీ (మట్టి పాత్రలు తయారుచేయడం) అంటే తనకెంతో ఇష్టమని, దీన్ని నేర్చుకోవడం ఎంతో సరదాగా ఉందంటూ.. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోల్ని ఇన్‌స్టాలో పంచుకుంది.

'కొత్తగా చేయాలనుకునే పనులు, నేర్చుకోవాలనుకునే నైపుణ్యాలు.. ప్రతి ఏటా బకెట్ లిస్ట్‌లో చేర్చుకోవడం చాలామందికి అలవాటే. అయితే పనిలో పడిపోయి వాటికి సమయం కేటాయించలేకపోతుంటారు కొందరు. 'ఏదో ఒక రోజు చేద్దాంలే!' అంటూ వాయిదా వేస్తుంటారు. కానీ అలా అనుకునే బదులు ఆ పనిని ఈరోజే మొదలుపెట్టేయండి. అలా నా బకెట్‌లిస్ట్‌లో పాటరీ ఒకటి. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో ఉండే ఆనందమే వేరు! ఇలా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ నన్ను నేను మెరుగుపరచుకునే ఈ ప్రక్రియ నాకు చాలా ఇష్టం కూడా!' అంటూ తన సందేశంతో ఫ్యాన్స్‌లో స్ఫూర్తి నింపిందీ అందాల తార.

శరీరానికి వ్యాయామం.. మనసుకి ఉత్సాహం!

అయితే ఎంతో సరదాని పంచే ఈ పాటరీతో శారీరకంగా, మానసికంగా పలు ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు.

ఈ కళతో మట్టి పాత్రల్ని కొత్తగా తయారుచేయాలనుకుంటారు కొందరు. ఇది ఏకాగ్రతను, సృజనాత్మకను పెంచుతుందంటున్నారు నిపుణులు.

పాటరీని ప్రయత్నించే క్రమంలో మనసులో ఒక రకమైన ఉత్సాహం కలుగుతుంది. ఇది ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ స్థాయుల్ని తగ్గించి ఒత్తిడిని దూరం చేస్తుందట. తద్వారా మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు.

కాస్త ఖాళీ సమయం దొరికితే చాలు.. ఫోన్‌తోనే గడిపేస్తుంటారు చాలామంది. అదే పాటరీని ప్రయత్నిస్తే డిజిటల్ డీటాక్స్‌ను పాటించిన వాళ్లవుతారు. ఇదీ ఒత్తిళ్లు, ఆందోళనల్ని దూరం చేసి మానసిక ప్రశాంతతను మెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు.

పాటరీలో భాగంగా మట్టి పాత్రలు తయారుచేస్తున్నప్పుడు సరైన ఆకృతి వస్తుందో, లేదోనన్న సందేహం కొంతమందిలో ఉంటుంది. అదే చక్కటి షేప్‌లో వచ్చినట్లయితే.. మనలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందంటున్నారు నిపుణులు.

ఈ కళను సాధన చేయడంలో భాగంగా.. మట్టి కలపడం, పాత్రల్లా మలచడం.. వంటి పనుల వల్ల చేతులు, మోచేతులు, భుజాల్లో కండరాలపై ఒత్తిడి పడుతుంది. ఫలితంగా వాటికి చక్కటి వ్యాయామం అంది అవి దృఢమవుతాయంటున్నారు నిపుణులు. అలాగే చేతి వేళ్ల కీళ్లూ ఫ్లెక్సిబుల్‌గా మారతాయంటున్నారు.

పాటరీని సాధన చేయడం వల్ల చేతులు, కాళ్లు, కళ్లకు మధ్య సమన్వయం మెరుగవుతుందని.. ఇది ఏకాగ్రతను, వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందంటున్నారు నిపుణులు.

పాటరీ విద్యను సహజసిద్ధమైన నొప్పి నివారిణిగానూ పేర్కొంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా మట్టి పాత్రల తయారీలో నిమగ్నమైతే.. దృష్టంతా దానిపైనే ఉంటుందని, ఫలితంగా ఆ సమయంలో నొప్పి తెలియకుండానూ జాగ్రత్తపడచ్చంటున్నారు. అందుకే దీన్ని ఎప్పుడో ఓసారి సాధన చేయడం కాకుండా.. రోజువారీ అలవాటుగా మార్చుకోమంటున్నారు.

బుల్లి అక్కాచెల్లెళ్లు.. భలే వ్యాపారవేత్తలు



కోళికోడ్: కేరళంలోని త్రిశ్శూర్ జిల్లా పెరమంగళం గ్రామానికి చెందిన అక్కాచెల్లెళ్లు కనిష్క (13), ఏకాంష్క (8) ఇంకా స్కూలు చదువు కూడా పూర్తికాక ముందే వ్యాపారవేత్తలుగా గుర్తింపు తెచ్చుకున్నారు. గత ఏడాది కాలంగా 'ఈస్థటిక్' అనే బ్రాండుతో వీరు తయారుచేస్తున్న లిప్‌బామ్‌లు, పెర్‌ఫ్యూమ్‌లు, సబ్బుల వంటివి దుబాయ్, లండన్ మార్కెట్లకు వెళుతున్నాయి. శనివారం కోళికోడ్‌లో జరిగిన యువ వ్యాపారవేత్తల సదస్సులో రాష్ట్ర పరిశ్రమల మంత్రి పి.కె.కున్హలికుట్టి ఈ సోదరీమణులు ఇద్దరినీ సన్మానించారు. "గొప్ప కలలతో వ్యాపార ప్రపంచంలో రాణిస్తున్న ఈ విద్యార్థినులను వేదికపై సత్కరించడం చక్కటి అనుభవం. భవిష్యత్తులో వీరు మరిన్ని విజయాలు సాధించాలి. వారికి ప్రభుత్వ సహకారం ఉంటుంది" అని మంత్రి ఆదివారం ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం సెప్టెంబర్ 29,2026





సెన్సెక్స్ 1124 పాయింట్ల పతనం..

8 లక్షల కోట్లు ఆవిరి

- సెన్సెక్స్ 1,124 పాయింట్లు పతనం
- నిఫ్టీ 360 పాయింట్లు నష్టం
- 23 వేల దిగువన నిఫ్టీ ముగింపు
- మదుపర్ల సంపదలో రూ.8 లక్షల కోట్లు ఆవిరి
- సెన్సెక్స్ 72,771.72 వద్ద ముగింపు
- నిఫ్టీ 22,780.25 వద్ద స్థిరీకరణ
- బ్రెంట్ క్రూడ్ 108 డాలర్లకు చేరిక
- ???? అమెరికా బాండ్ రాబడులు 5% పైనే
- విదేశీ మదుపర్ల భారీ అమ్మకాలు
- శుక్రవారం రూ.3,696 కోట్ల ఈక్విటీ విక్రయాలు
- డాలర్‌తో రూపాయి విలువ 96.03
- సెన్సెక్స్ 30లో ఇన్ఫోసిస్ మినహా అన్ని షేర్లు నష్టాల్లో

ముంబయి:

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1124 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 360 పాయింట్లు నష్టపోయి 23 వేల మార్కు దిగువన స్థిరపడింది. హర్మూజ్‌ను తెరిచే శాంతి ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించినట్లు వార్తలు రావడంతో చమురు ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. దీనికితోడు విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలు, బాండ్ల రాబడులు పెరగడం వంటివి సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.8 లక్షల కోట్లు ఆవిరై రూ.474 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 73,734.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,895.74) నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 72,716.23 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1124.02 పాయింట్ల నష్టంతో 72,771.72 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 360.25 పాయింట్ల నష్టంతో 22,780.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 96.03గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్ మినహా మిగిలిన షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎల్అండ్‌టీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 108 డాలర్లకు చేరింది. బంగారం ఔన్సు 4154 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

మార్కెట్ పతనానికి కారణాలు ఇవీ..

హర్మూజ్‌ను తెరిచే శాంతి ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించినట్లు వార్తలు రావడంతో చమురు ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర దాదాపు 4 శాతం పెరిగి 108 డాలర్ల వద్దకు చేరింది.

అమెరికా బాండ్ల ప్రతిఫలాలు 5% పైన కొనసాగుతుండడం మన ఈక్విటీలకు సౌకర్యవంతంగా లేదని మార్కెట్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇది సూచీలపై ప్రతికూల ప్రభావం చూపిస్తోంది.

విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలు కూడా సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. శుక్రవారం నాటి సెషన్‌లో రూ.3,696 కోట్ల విలువైన ఈక్విటీలను వీరు విక్రయించారు.

నెలల వ్యవధిలో వేలసార్లు అదుపుతప్పి..

నియంత్రించలేని స్థాయికి ఏఐ!



కృత్రిమ మేధ తో భవిష్యత్తులో భారీ ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సంస్థలు విధించిన కఠినమైన నెట్‌వర్క్, ఇంటర్నెట్ ఆంక్షలను దాటుకుని.. బాహ్య ప్రపంచంలోని పబ్లిక్ ఇంటర్నెట్‌ను ఏఐ ఏజెంట్లు యాక్సెస్ చేస్తుండడంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షలు జరుపుతోన్న సమయంలో ఇప్పటి వరకు వేలసార్లు ఏఐ ఏజెంట్లు ఉల్లంఘనలకు (ూశీవత్ఱుశ్రీ ఝుటవ్ఎ ×అఎఱనవత్ం) పాల్పడినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. నియంత్రించలేని స్థాయిలో అవి తమను తాము అభివృద్ధి చేసుకుంటున్నట్లు పేర్కొన్నాయి. దీంతో ఈ విషయాలపై ఓపెన్ఏఐ, ఆంథ్రోపిక్ సహా ఇతర టెక్ సంస్థల పరిశోధకులు దర్యాప్తు చేపట్టాయి.

నెలల వ్యవధిలో ఏఐ ఏజెంట్లు వేలసార్లు ఉల్లంఘనలకు పాల్పడ్డాయి. ఈ ఉల్లంఘనల్లో అత్యధికంగా ఓపెన్ఏఐకు చెందినవే ఉండడం గమనార్హం. రక్షణ వ్యవస్థలను దాటి, డిజిటల్ హైజాకింగ్‌లలో ఇవి పాల్గొన్నాయి. కంపెనీల నియంత్రణ నుంచి తప్పించుకొని వెబ్‌సైట్‌లను హైజాక్ చేయడం, మానిటరింగ్ వ్యవస్థలను దాటి చేయకూడని పనులే కాకుండా.. కొన్ని సందర్భాల్లో క్రిమినల్ చర్యలకు కూడా పాల్పడ్డాయని కంట్రోల్ఏఐ అనే పర్యవేక్షక సంస్థ కార్యనిర్వాహక డైరెక్టర్, ఏఐ పరిశోధకుడు కానర్ లీహీ తెలిపారు. కొన్ని ఉల్లంఘనల్లో 'రెడ్-టీమింగ్' కార్యకలాపాలు కూడా ఉన్నాయి. భద్రతా చర్యలను పరీక్షించడానికి కంపెనీలే ఉద్దేశపూర్వకంగా తమ ఏఐ మోడళ్లతో తప్పుగా ప్రవర్తింపజేయడం ఇందులో భాగం. ఇటీవల ఓపెన్ఏఐ సైబర్‌సెక్యూరిటీ ఏజెంట్లు ఆంక్షలను దాటి, హగ్గింగ్ ఫేస్ వ్యవస్థను యాక్సెస్ చేయడం, అమెరికా ప్రభుత్వ వెబ్‌సైట్లలోకి చొరబడి అందులోని సమాచారాన్ని యాక్సెస్ చేయడం వంటి ఘటనలు జరిగిన విషయం తెలిసిందే. దీంతో ఏజెంట్లు సొంతంగా ప్రవర్తించడం, వెబ్‌సైట్లను హ్యాక్ చేయడం, గోప్య సమాచారాన్ని బహిర్గతం చేయడం వంటి వాటిని నిరోధించేందుకు.. చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఓపెన్ఏఐ పరిశోధనలు చేస్తోంది.

దిగొస్తున్న బంగారం, వెండి ధరలు..

10 గ్రాముల ధర ఎంతంటే..?

అంతర్జాతీయ విపణిలో బంగారం, వెండి ధరలు దిగొస్తున్నాయి. చమురు మంటలతో నెలకొన్న ద్రవ్యోల్బణ భయాలు, ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు అంచనాలతో ఈ లోహాలకు గిరాకీ తగ్గుతోంది. దీంతో వీటి ధరలు ఒత్తిడికి గురవుతున్నాయి. సోమవారం ఉదయం హైదరాబాద్ విపణిలో 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,300గా ఉంది. అటు కేజీ వెండి ధర రూ.2.31లక్షలకు తగ్గింది.

అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర సోమవారం దాదాపు 2.1శాతం పతనమై.. ఔన్సు ధర 4,199 డాలర్లకు దిగొచ్చింది. బంగారం ధర ఒక రోజులో ఈ స్థాయిలో తగ్గడం సెప్టెంబరు 1 తర్వాత మళ్లీ ఇప్పుడే కావడం గమనార్హం. ఇక, వెండి కూడా ఔన్సు ధర 62 డాలర్లకు పడిపోయింది. కమొడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ (అక్టోబరు డెలివరీ) 10 గ్రాముల ధర రూ.1.48 లక్షలుగా ఉంది. సిల్వర్ ఫ్యూచర్ కేజీ ధర రూ.2.28 లక్షల వద్ద కొనసాగుతోంది.



పండగల వేళ ధరాఘాతం.. ఏసీ, టీవీ, గృహోపకరణాలు ప్రియం హర్మూజ్‌ను తెరిచే శాంతి ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించడంతో పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా కన్పించడం లేదు. దీంతో బ్రెంట్ క్రూడ్ ధర 106 డాలర్లకు చేరుకుంది. ఇదిలానే కొనసాగితే.. ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు, ఇటీవల వడ్డీ రేట్లను పెంచిన అమెరికా ఫెడ్.. అక్టోబరులోనూ మరోమారు పెంపు చేపట్టే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఇక, అమెరికా బాండ్ల ప్రతిఫలాలు 5% పైనే ఉన్నాయి. మరోవైపు, అమెరికా డాలర్ సూచీ కూడా 101.39కి పెరిగింది. రెండు నెలల్లో ఇదే గరిష్ఠ స్థాయి కావడం గమనార్హం. ఈ పరిణామాలన్నింటితో బంగారం, వెండిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపట్లేదని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. ఫలితంగా వీటి ధరలు దిగొస్తున్నాయి.

ఎల్‌పీజీ ఇ-కేవైసీ, ఎఫ్‌డీ రేట్లు.. అక్టోబరు నుంచి కొత్త రూల్స్

ప్రతి నెలా మాదిరిగానే అక్టోబరు నెలలోనూ ఆర్థిక పరంగా పలు మార్పులు రాబోతున్నాయి. ఎల్‌పీజీ ఇ-కేవైసీ, ఎఫ్‌డీ రేట్లకు సంబంధించిన నిబంధనలు అమల్లోకి రానున్నాయి. దీంతో పాటు మన నిత్య జీవితంలో ఎంతగానో భాగమైపోయిన యూపీఐ లావాదేవీలపై రుసుములు కూడా ఈ నెలల్లోనే అమల్లోకి రానున్నాయి.

ఎల్‌పీజీ ఇ-కేవైసీ

ఎల్‌పీజీ వినియోగదారులు బయోమెట్రిక్ ఆధార్ అథంటికేషన్ (జు-ఖ్జ) ప్రక్రియను సెప్టెంబర్ నెలాఖరులోపు పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టంచేసింది. ఒకవేళ గడువు దాటితే రాయితీ వర్తించదు. అక్రమ గ్యాస్ కనెక్షన్లను అడ్డుకట్ట వేయడంతో పాటు రాయితీ దుర్వినియోగం కాకుండా చేసేందుకు ప్రభుత్వం ఈ ప్రక్రియను ప్రవేశపెట్టింది. ఆయిల్ కంపెనీల యాప్, గ్యాస్ ఏజెన్సీలు, గ్యాస్ డీలర్ల వద్ద నెలాఖరులోపు ఇ-కేవైసీ పూర్తి చేయొచ్చు.

డేటా వద్దనుకుంటే.. కాల్స్‌కే చెల్లించొచ్చు



సిలిండర్ ధరలు: అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ప్రతి నెలా మొదటి తేదీన గృహ, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను చమురు సంస్థలు సవరిస్తుంటాయి. సెప్టెంబర్ నెలలో గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచినప్పటికీ.. కమర్షియల్ సిలిండర్ ధర స్వల్పంగా (రూ.10)గా పెంచాయి. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ ధరలను సవరించే అవకాశం ఉంది.

యూపీఐపై ఛార్జీలు

ఇన్నాళ్లూ ఉచితంగా ఆనందించిన యూపీఐ లావాదేవీలపై ఇకపై ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. అక్టోబరు 15 నుంచి రూ.2000 పైబడిన లావాదేవీలపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేటు (వీణ=) వర్తించనుంది. చిరు వ్యాపారులకు, వ్యక్తులు చేసే లావాదేవీలకు దీన్నుంచి మినహాయింపు ఉంది. పెట్రోల్ పంపులు, ఇన్సూరెన్స్ వంటి చెల్లింపులకు ఫ్లాట్ ఎండీఆర్ రూ.5 వర్తిస్తుంది.

ఎఫ్‌డీ రూల్స్

బల్క్ డిపాజిట్లపై (రూ.3కోట్లు, అంతకంటే ఎక్కువ) వడ్డీ రేట్లను వెల్లడించే విషయంలో బ్యాంకులకు ఆర్‌బీఐ కీలక ఆదేశాలు జారీ చేసింది. అక్టోబరు 1 నుంచి ఈ తరహా డిపాజిట్లపై వడ్డీ రేట్లను ప్రతి రోజూ ఉదయం 10 గంటలకల్లా తన వెబ్‌సైట్‌లో ప్రచురించాల్సి ఉంటుంది. ఒకే తేదీన స్వీకరించిన డిపాజిట్లపై వడ్డీ రేటును నిర్ణయించేటప్పుడు బ్యాంకులు కస్టమర్ల మధ్య గానీ, బ్రాంచీల మధ్య గానీ వివక్ష చూపకూడదని ఆర్‌బీఐ పేర్కొంది.

సొంత వాహనం కొనుగోలు చేయడం సగటు కుటుంబానికి పెద్ద కల. చాలామంది రుణ సదుపాయంతోనే కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాణిజ్య వాహనాలను కొనుగోలు చేస్తుంటారు. అనుకోని ఆర్థిక ఇబ్బందుల వల్ల ఒకటో రెండో వాయిదాలు (ఈఎంఐ)లు ఆలస్యమైతే రికవరీ ఏజెంట్లు రోడ్లపై వాహనాలను అడ్డుకోవడం, భయభ్రాంతులకు గురి చేయడం, వాహనాన్ని తీసుకెళ్లడం లాంటి ఘటనలు తీవ్ర వేదనకు గురిచేస్తుంటాయి. నిబంధనలకు విరుద్ధంగా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా జప్తు చేయడం తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యల నుంచి భాధితులకు చట్టపరంగా పూర్తి రక్షణలు ఉన్నాయని ఇటీవల ఒక తీర్పులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సరిగ్గా నోటీసులు ఇవ్వకుండా ట్రక్కును అక్రమంగా జప్తు చేసి, వేలం వేసిన కేసులో బాధిత యజమానికి రూ.10లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

ఒక్క నెల వాయిదా చెల్లించనంత మాత్రాన బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు వెంటనే వాహనాన్ని స్వాధీనం చేసుకోవు. సాధారణంగా వరుసగా మూడు

వాహనాన్ని జప్తు చేస్తే

ఈఎంఐలు బాకీ పడితేనే దాన్ని డిఫాల్ట్‌గా పరిగణించి రుణ వసూలు చర్యలు చేపడుతారు. ఖాతా బాకీ పడగానే బాకీలను క్రమబద్ధీకరించుకోవడానికి లేదా రుణ మొత్తాన్ని ఒకేసారి చెల్లించేందుకు స్పష్టమైన సమయాన్ని ఇస్తూ ఫైనాన్స్ సంస్థ 'లోన్ రీకాల్ నోటీసు' ఇస్తుంది. ఆ నిర్ణీత గడువులోగా రుణగ్రహీత నుంచి స్పందన లేకపోతే, 7 రోజుల గడువుతో మరో నోటీసు జారీ చేస్తారు. ఈ నోటీసు వాహనదారుడికి అందిన నాటి నుంచే గడువును లెక్కిస్తారు.

వాహనాన్ని స్వాధీనం చేసుకునేందుకు వచ్చే ఏజెంట్ వద్ద బాకీ నోటీసు ప్రతితోపాటు, బ్యాంకు/ఆర్థిక సంస్థ జారీ చేసే అధికారిక పత్రం, ఏజెంటు గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలి. స్వాధీనం చేసుకునే సమయంలో వాహనం రంగు, కండిషన్, మైలేజీ రీడింగ్, అందులో ఉన్న వ్యక్తిగత వస్తువుల వివరాలను నమోదు చేసి, రుణగ్రహీత సంతకం తీసుకోవాలి. స్వాధీనం చేసుకున్న తేదీ, సమయం, ప్రాంతం, ఏజెంటు వివరాలతో 'పొసెషన్ మెమో' అందించాలి. వాహనాల జప్తు కేవలం పగటిపూట మాత్రమే, శాంతియుతంగా జరగాలి. బెదిరించడం, ప్రహారీ తాళాలు పగలగొట్టడం, ప్రయాణికులు లోపల ఉండగానే టోయింగ్ చేయడం లేదా యజమానికి తెలియకుండా వాహనాన్ని ఎత్తుకెళ్లడం చట్టవిరుద్ధం.

ఏం చేయాలి?

రుణగ్రహీతకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా వాహనాన్ని తీసుకెళ్తే, వెంటనే సదరు రుణ సంస్థను లిఖిత పూర్వకంగా వివరణ కోరాలి.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పతిక
మంగళవారం సెప్టెంబర్ 29,2026



పీటీ ఉష రికార్డు బద్దలు కొట్టిన విత్య రామరాజ్



ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ విత్య రామరాజ్ అద్భుతమైన ప్రదర్శనతో కాంస్యం సొంతం చేసుకుంది. అదే సమయంలో పీటీ ఉష రికార్డును ఆమె బద్దలు కొట్టింది. రన్నర్ గుల్వీర్ సింగ్ మరో రజతం సాధించాడు. దీంతో ప్రస్తుతం భారత్ ఖాతాలో 41 పతకాలు ఉన్నాయి . మరో వారం రోజులు మాత్రమే ఉన్న ఈ పోటీల్లో టీమ్ఇండియా 'సెంచరీ' కొట్టాలని చూస్తోంది. బాక్సింగ్‌లో మొత్తం ఆరు పతకాలను మన బాక్సర్లు ఖాయం చేసుకున్నారు.

దాదాపు నాలుగు దశాబ్దాలుగా పీటీ ఉష పేరిట ఉన్న 55.42 సెకన్ల అత్యుత్తమ టైమింగ్‌ను విత్య అధిగమించింది. 400 మీటర్ల హార్డిల్స్‌లో విత్య 54.75 సెకన్లలో ఛేదించి మూడో స్థానంతో రేసు ముగించింది. దీంతో కాంస్య పతకం వరించింది. ఈ ఈవెంట్‌లో యూఏఈకి చెందిన మరియం కరీమ్ స్వర్ణం, కజకిస్థాన్ అథ్లెట్ అదెలినా జెమ్స్ రజతం కైవసం చేసుకున్నారు.

గుల్వీర్ సింగ్ అద్భుతం..

భారత రన్నర్ గుల్వీర్ సింగ్ అద్భుతం చేశాడు. ఇప్పటికే 10వేల మీటర్ల రేసులో రజతం నెగ్గిన అతడు.. 1500 మీటర్ల పరుగు పందెంలోనూ సిల్వర్‌తో మెరిశాడు. తన వ్యక్తిగత బెస్ట్ టైమింగ్‌ను నమోదు చేశాడు. ఈ రేసును అతడు 3:36.72 నిమిషాల్లో పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచాడు. దీంతో అతడికి మరో రజతం వరించింది.

ఇషా సింగ్‌కు రజతం.. పింకీ బల్హారాకు కాంస్యం



ఆసియా క్రీడల్లో తొమ్మిదో రోజు భారత్ పతకాల వేట మొదలుపెట్టింది. షూటింగ్‌లో రజతం, కురాష్‌లో కాంస్య పతకాలను సొంతం చేసుకుంది. ఇక బాక్సింగ్‌లో స్టార్ బాక్సర్ లవ్లీనా పతకం ఖాయం చేసుకుంది. ప్రస్తుతం భారత్ 39 పతకాలతో 12వ స్థానంలో ఉంది. ఇందులో నాలుగు స్వర్ణాలు, 17 రజతాలు, 18 కాంస్యాలు ఉన్నాయి.

షూట్ ఆఫ్‌లో బంగారం మిస్..

షూటింగ్ వ్యక్తిగత విభాగంలో భారత్ షూటర్ ఇషా సింగ్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. 25 మీటర్ల వ్యక్తిగత విభాగంలో చైనాకు చెందిన జియో జియారుక్సాన్‌తో గోల్డ్ కోసం ఇషా పోటీ పడింది. చివరి వరకూ హోరాహోరీగా వీరి మధ్య పోరు సాగింది. స్కోర్లు సమం కావడంతో.. షూట్ ఆఫ్‌నకు వెళ్లింది. అందులో చైనా షూటర్ గెలిచి స్వర్ణం దక్కించుకుంది. దీంతో ఇషా సింగ్‌కు రజతం సొంతమైంది.

2018లోనూ..

కురాష్ క్రీడలో భారత అథ్లెట్ పింకీ బల్హారా కాంస్య పతకం సొంతం చేసుకుంది. సెమీస్‌లో కొరియా క్రీడాకారిణి మో సుమిన్ (5-0) చేతిలో ఓడిపోయింది. దీంతో 2018 ఆసియా క్రీడల్లో కాంస్యం సాధించిన ఆమె.. మరోసారి అదే ప్రదర్శనతో పతకం దక్కించుకుంది. ఇక స్టార్ బాక్సర్ లవ్లీనా పతకం ఖాయం చేసుకుంది. మహిళల 75 కిలోల విభాగంలో లవ్లీనా 5-0 తేడాతో దక్షిణ కొరియా బాక్సర్‌పై విజయం సాధించి సెమీస్‌లో అడుగు పెట్టింది.

డబ్ల్యూపీఎల్ 2027.. రిటెన్షన్ జాబితా విడుదల



వచ్చే నెలలో మహిళల ప్రిమియర్ లీగ్ 2027 సీజన్‌కు (ఔూ 2027) సంబంధించి వేలం జరగనుంది. కోచి వేదికగా నిర్వహించేందుకు బీసీసీఐ ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో ప్లేయర్ల రిటెన్షన్ జాబితాను ఐదు ఫ్రాంచైజీలు విడుదల చేశాయి.

ఎవరెవరు ఉన్నారంటే?

దిల్లీ క్యాపిటల్స్ (13): అన్నాబెల్ సదర్లాండ్, చినెల్లె హెన్రీ, దీయా యాదవ్, జెమీమా రోడ్రిగ్స్, లారా వాల్వార్ట్, లూసీ హామిల్టన్, మమతా మామిడాల, మారిజెన్నె కాప్, మిన్ను మని, నందని శర్మ, నికీ ప్రసాద్, షఫాలీ వర్మ, శ్రీ చరణి

గుజరాత్ జెయింట్స్ (15): అనుష్క శర్మ, ఆష్లే గార్డెనర్, బెత్ మూనీ, భారతి ఫుల్మాలి, జార్జియా వారెహమ్, హ్యాపీ కుమారి, జింతామణి కలితా, కనిక అహుజా, కశ్వీ గౌతమ్, కిమ్ గార్త్, రాజేశ్వరి గైక్వాడ్, రేణుకా సింగ్, సోఫీ డివైన్, తనూజ కాన్వెర్, యస్తికా భాటియా

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (14): అరుంధతి రెడ్డి, ఎల్సీ పెర్రీ, జార్జియా వోల్, లారెన్ బెల్, నదినె డి క్లార్క్, పూజా వస్త్రాకర్, ప్రత్యూష కుమార్, ప్రేమా రావత్, రాధా యాదవ్, రిచా ఘోష్, సయాలీ సత్గరె, శ్రేయాంక పాటిల్, స్మృతి మంధాన

యూపీ వారియర్స్ (11): దీప్తి శర్మ, హర్లీన్ డియోల్, క్రాంతి గౌడ్, మెగా లానింగ్, ఫోబ్ లిట్చ్‌ఫీల్డ్, ప్రతీకా రావల్, శిఖా పాండే, షిప్రా గిరి, సిమ్రన్ షైక్, సోఫీ ఎక్లెస్టోన్, తారా నోరిస్

ముంబయి ఇండియన్స్ (11): అమన్ జోత్ కౌర్, అమెలియా కెర్, హర్మన్ ప్రీత్ కౌర్, హీలే మాథ్యూస్, నటాలీ సివెర్ బ్రంట్, నికోలా కేరీ, రహిలా ఫర్డోస్, సజీవన్ సజన, సంస్కృతి గుప్తా, షబ్నమ్ ఇస్మాయిల్, వైష్ణవి శర్మ



సచిన్, ధోని స్థానాలు ఎప్పటికీ పదిలమే: కోహ్లీ

అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఇప్పటి వరకు ఇద్దరు మాత్రమే పదిహేను వేలకుపైగా పరుగులు చేసిన బ్యాటర్లు. ఆ ఇద్దరూ భారత ఆటగాళ్లే కావడం గమనార్హం. కానీ, అత్యంత వేగంగా ఈ ఘనతను అందుకొన్నది మాత్రం విరాట్ కోహ్లీనే. సచిన్ తెందుల్కర్ (377) కంటే 74 ఇన్నింగ్స్‌లను విరాట్ (303) తక్కువ తీసుకున్నాడు. దీంతో సచిన్‌తో తనను పోల్చడంపై విరాట్ కోహ్లీ స్పందించాడు. తన హృదయంలో సచిన్‌తోపాటు మరొక ప్లేయర్‌కూ ప్రత్యేక స్థానం ఉందని స్పష్టం చేశాడు.

"నా దృష్టిలో సచిన్ ఎప్పటికీ సచిన్ పాజీనే. ఇక ఎంఎస్ ధోని (మీ ణష్ట్రశీఅఅ) నా తొలి కెప్టెన్. వీరిద్దరికీ నా మనసులో ప్రత్యేక స్థానం ఉంటుంది. అందులో ఎటువంటి మార్పు ఉండదు. ఇప్పటికే నేను చాలా సాధించా.. స్థిరపడిపోయానని ఎప్పుడూ భావించలేదు. ఇక చాలు.. అంతా సాధించేశాను అనుకునే స్థాయికి ఎవరూ చేరుకోలేరనేది నా భావన. ఇప్పటి వరకు సాధించిన దానికి సంతృప్తి ఉండొచ్చు. కానీ, క్రీడల్లో నిబద్ధతతో శ్రమిస్తూ.. వినమ్రతతో ఉండాలి. అందరికంటే నేనే గొప్ప అనే అహంకార ధోరణి అస్సలు పనికిరాదు. ఆ భావన ఎప్పుడైతే మొదలువుతుందో.. పతనానికి నాంది పలికినట్లే. సచిన్ (ఝఎష్ట్రఅఅ ఎవఅఎబశ్రీఝతీ) క్రికెట్‌ను సమూలంగా మార్చేశారు. గణాంకాలు లేదా ఇతర పోలికల పరిధిని దాటిన గొప్ప విషయం మరొకటి ఉంది. అభిమానులపై ఆయన చూపిన ప్రభావం ఎప్పటికీ చెరిగిపోదు" అని కోహ్లీ వెల్లడించాడు.

అభిమానుల కోణంలో..

"నేను దేశం కోసం సాధించిన విజయాలను ఆటను అమితంగా ఇష్టపడేవారు పొగుడుతూ ఉంటే కలిగే అనుభూతి బాగానే ఉంటుంది. అభిమానులు నన్ను చూసే దృక్పథం భిన్నమైంది. వారిలోని ఆ కోణాన్ని నేను పూర్తిగా అర్థం చేసుకోలేను. అయితే, వారు ఊహించుకునే వ్యక్తిని మాత్రం నేను కాదని భావిస్తా. కేవలం వారికి నా ఆటతీరు గురించి మాత్రమే తెలుసు. నా మూలాలు ఏంటో.. నేను ఎక్కడి నుంచి వచ్చానో నాకు బాగా తెలుసు. ఇతరులు నన్ను చూసే కోణంలో నేనెప్పుడూ చూసుకోను" అని కోహ్లీ (ఎఅతీఘ్ ఖశీష్ట్రశ్రీఅ) వ్యాఖ్యానించాడు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం సెప్టెంబర్ 29,2026

‘అనకాపల్లి’ చిత్రం పెద్ద హిట్ అవ్వాలి.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సెన్సేషనల్ డైరెక్టర్ వి. వి. వినాయక్

‘అనకాపల్లి’ సౌండ్ రెండు రాష్ట్రాల్లో గట్టిగా వినిపించాలని కోరుకుంటున్నాను.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శివ నిర్వాణ

జన తెలంగాణ సినిమా

భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నటిస్తూ, నిర్మించిన రా అండ్ రస్టిక్ చిత్రం ‘అనకాపల్లి’. ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. కాండ్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీకి త్రినాథరావు నక్కిన కథ, స్క్రీన్ ప్లేని అందించారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..వి.వి. వినాయక్ మాట్లాడుతూ .. ‘లగడపాటి శ్రీధర్ గారికి మా అందరికంటే సినిమా పిచ్చి ఎక్కువగా ఉంటుంది. ఆయనకి సినిమా పట్ల ఉన్న ప్యాషన్ గురించి నాకు తెలుసు. విక్రమ్ పెద్ద హీరో అయి శ్రీధర్ గారి కోరికని నెరవేర్చుతాడు. తారక్ పొన్నప్ప అందరినీ భయపెట్టేస్తున్నాడు. దర్శక, నిర్మాతలకు మంచి లాభాలు రావాలి. విక్రమ్ పెద్ద హీరో అవుతాడు. ‘అనకాపల్లి’ చిత్రం పెద్ద హిట్ అవ్వాలి’ అని అన్నారు.మైత్రి రవి మాట్లాడుతూ .. ‘లగడపాటి శ్రీధర్ మాకు మంచి మిత్రులు. విక్రమ్ పెద్ద హీరో అవ్వాలని కోరుకుంటున్నాను. తారక్ తన పర్ఫామెన్స్‌తో అందరినీ భయపెడుతున్నాడు. ఈ చిత్రంలో పని చేసిన ప్రతీ ఒక్కరికీ ఆల్ ది బెస్ట్. శ్రీధర్ అన్న ఇంత త్వరగా హీరోని చేస్తాడని అనుకోలేదు. ముందు ఆయనే హీరో అయి తర్వాత కొడుకుని తీసుకు వస్తారని అనుకున్నాం (నవ్వుతూ). ‘రంగస్థలం’ టైంలో సినిమా చూసి రూటెడ్ కథలు చెప్పాలని పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ‘అనకాపల్లి’లోనూ అంతే రూటెడ్, డెప్త్ కనిపిస్తోంది. మొత్తం అనకాపల్లిలోనే షూట్ చేయడం గొప్ప విషయం. ‘ఇరుముడి’కి కూడా మేం చాలా వరకు కొత్త వారిని తీసుకుని లైవ్ లొకేషన్స్‌లో చేశాం. ‘అనకాపల్లి’కి కూడా పెద్ద ఆదరణ లభించాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.శివ నిర్వాణ మాట్లాడుతూ .. ‘అనకాపల్లితో నాకు మంచి ఎమోషన్ ఉంది. నేను అక్కడే డిగ్రీ చదివాను. నేను కూడా అనకాపల్లి ఎమోషన్ మీద కథ రాయాలని అనుకున్నా. కానీ త్రినాథ్ గారు నాకు ఆ అవకాశం ఇవ్వలేదు.



‘అనకాపల్లి’ చిత్రంతో త్రినాథ్ రావు గారు ప్రయోగం చేశారు. ఇకపై నటుడిగానూ త్రినాథ్ బిజీగా అవుతారని ఆశిస్తున్నాను. విక్రమ్ పెద్ద హీరో అవుతాడు. తారక్ అందరినీ భయపెడుతున్నాడు. సంధ్య గారు, ఇంద్రజ గారిని చూస్తుంటే పాజిటివ్ వైబ్స్ వస్తుంటాయి. దర్శక, నిర్మాతలకు ఈ చిత్రంతో మంచి విజయం దక్కాలి. అక్టోబర్ 2న ఈ చిత్రం రాబోతోంది. ‘అనకాపల్లి’ సౌండ్ రెండు రాష్ట్రాల్లో గట్టిగా వినిపించాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.సాయి రాజేష్ మాట్లాడుతూ .. ‘త్రినాథరావు గారు నిర్మాత, నటిస్తున్నాడు అని తెలియడంతో ఆశ్చర్యపోయాను. ట్రైలర్‌లో ఆయన అద్భుతంగా కనిపించారు. నాయుడు గారు ఇంకా ఇలానే మంచి సినిమాల్ని చేయాలని కోరుకుంటున్నాను. నాకు శ్రీధర్ గారు అంటే చాలా ఇష్టం. ‘హృదయకాలేయం’ తర్వాత ఆయనే నాకు మొదటగా కాల్ చేసి ఆఫర్ ఇచ్చారు. నా మూవీ నుంచి వచ్చే ప్రతీ కంటెంట్‌ని శ్రీధర్ గారు అభినందిస్తుంటారు. విక్రమ్ అతి తక్కువ సమయంలోనే పెద్ద హీరో అవుతాడు. ‘అనకాపల్లి’ టీంకు ఆల్ ది బెస్ట్’ అని అన్నారు.ఆర్వీ పట్నాయక్ మాట్లాడుతూ .. ‘త్రినాథరావు గారి ఆలోచనకు రూపమే ‘అనకాపల్లి’. ఈ మూవీని ఆల్రెడీ నేను చూశాను. త్రినాథరావు గారి రూపంలో ఇండస్ట్రీలోకి మరో గొప్ప ఆర్టిస్ట్ దొరికారు. ఖగేష్‌కి పెద్ద పెద్ద ఆఫర్లు వస్తాయి. దేవ్‌జండ్ మ్యూజిక్ బాగుంది. తల్లి పాత్రలో ఇంద్రజ గారు అందరినీ ఆకట్టుకుంటారు. సంధ్య ఈ సినిమాలో నిజంగానే అనకాపల్లి అమ్మాయిలా కనిపిస్తుంది. విక్రమ్ కోసమే నేను ఇక్కడకు వచ్చా. ‘అనకాపల్లి’ చిత్రంలో విక్రమ్ ఎంతో కష్టమైన పాత్రను ఎంతో ఇష్టంగా, అద్భుతంగా చేశాడు. తారక్‌ని తెరపై చూస్తే భయమేసింది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్’ అని అన్నారు.విక్రమ్ సహిదేవ్ మాట్లాడుతూ .. “అనకాపల్లి’ ఈవెంట్‌కి వచ్చిన మా అతిథులు వినాయక్ గారు, శివ నిర్వాణ గారు, మైత్రి రవి గారు, సాయి రాజేష్ గారు, ఆర్వీ పట్నాయక్ గారు ఇలా అందరికీ థాంక్స్. ఈ జర్నీలో నాకు తోడుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నాకు ఎప్పుడూ అండగా ఉండే నా స్నేహితులకు థాంక్స్. ‘అనకాపల్లి’ ఒక ప్రేమ కథ, ఫ్రెండ్షిప్ కథ.. ఓ ఫ్యామిలీ కథ. ఆడియెన్స్ రెస్పాన్స్ కోసం ఎదురు చూస్తున్నాను. అక్టోబర్ 2న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి’ అని అన్నారు.త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ .. ‘ఆట మంచి రసవత్తరంగా ఉన్నప్పుడు మరింత ఇంట్రెస్టింగ్‌గా చూస్తాం. ‘అనకాపల్లి’ చిత్రంలో ప్రతీ పాత్ర మధ్య అంతే పోటీ ఉంటుంది. ఒకరిని చూసి మరొకరు పోటీ పడి నటించారు. ‘అనకాపల్లి’ చిత్రాన్ని ఒక్క సెకన్ కూడా డీవియేట్ అవ్వకుండా చూస్తారు. ఈ చిత్రంలో పాటలు, మాటలు, ఫైట్స్ ఇలా అన్నీ ఒకదాన్ని మించి మరొకటి ఉంటుంది. అక్టోబర్ 2న మా సినిమా రాబోతోంది. ఇందులో ఇంకో డౌట్ పెట్టుకోకండి. అందరూ థియేటర్లో మా మూవీని తప్పకుండా చూడండి’ అని అన్నారు.లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ .. “అనకాపల్లి’ సినిమాని ఆల్రెడీ మేం చూశాం. సరికొత్తగా ఉంటుంది. ప్రేమ ఎంత మధురం.. ప్రియురాలు అంత కఠినం అనే లైన్స్ గుర్తు పెట్టుకోండి. ప్రియుడు మరింత వయలెంట్‌గా ఉంటే ఎలా ఉంటుంది.. ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయ్ అనేది ఈ చిత్రంలో అద్భుతంగా చూపించారు. ప్రియుడు ఎలా ఉండాలని ఇందులో గొప్పగా చూపించారు. తారక్ పొన్నప్ప అద్భుతంగా నటించారు. ఏ సినిమాకి అయినా ప్రతినాయకుడు ముఖ్యం. తారక్ అందరినీ సర్ ప్రైజ్ చేస్తాడు. సంధ్య కూడా గొప్పగా నటించింది. ఇంద్రజ గారు ఈ చిత్రానికి ప్రాణం పోశారు. త్రినాథ్ గారు కొత్తగా కనిపిస్తారు. మా కోసం వచ్చిన వినాయక్ గారు, శివ నిర్వాణ గారు, సాయి రాజేష్ గారు, మైత్రి రవి గారికి థాంక్స్. విక్రమ్ చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్‌ను స్టార్ట్ చేశాడు. సినిమా పట్ల విక్రమ్‌కి ఎంతో కమిట్మెంట్ ఉంటుంది. ఈ చిత్రంతో విక్రమ్ నన్ను సర్ ప్రైజ్ చేశాడు. ‘అనకాపల్లి’ సినిమా అక్టోబర్ 2న రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి’ అని అన్నారు.తారక్ పొన్నప్ప మాట్లాడుతూ .. “అనకాపల్లి’లో అవకాశం ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ మూవీని అందరూ ఎంజాయ్ చేస్తారు. ఇదొక కల్ట్ స్టోరీ. ప్రేమ, స్నేహం అన్ని ఎమోషన్స్‌ని ఇందులో చూపించారు. అక్టోబర్ 2న అందరం థియేటర్లో కలుద్దాం’ అని అన్నారు.ఇంద్రజ మాట్లాడుతూ .. “అనకాపల్లి’ సక్సెస్ మీట్‌లో మేం ఎక్కువగా మాట్లాడతాం. విక్రమ్, సంధ్య, తారక్ మధ్య జరిగే కథను ఇంత వరకు ఎక్కడా చూసి ఉండరు. అందరినీ సర్ ప్రైజ్ చేసేలా ఈ చిత్రం ఉంటుంది. విక్రమ్ అద్భుతంగా నటించాడు. కళ్లతోనే మాట్లాడతాడు. విక్రమ్ ఎంతో ఎత్తుకు ఎదుగుతాడు. ‘అనకాపల్లి’ చిత్రంలో లవ్, ఫ్రెండ్షిప్, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటుగా మంచి సందేశం ఉంటుంది’ అని అన్నారు.సంధ్య వశిష్ట మాట్లాడుతూ .. “అనకాపల్లి’ చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఖగేష్ గారు ఈ జర్నీలో నాకెంతో సపోర్ట్ చేశారు. విక్రమ్‌తో నటించడం ఆనందంగా ఉంది. త్రినాథరావు గారు, ఇంద్రజ గారితో స్క్రీన్ షేర్ చేసుకోవడంతో సంతోషంగా ఉంది. అక్టోబర్ 2న మా సినిమా రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి’ అని అన్నారు.కిరణ్ షా హుస్సేన్ మాట్లాడుతూ .. “అనకాపల్లి’ సినిమాని ఆల్రెడీ చూశాను. అద్భుతంగా ఉంది. మ్యూజిక్ గొప్పగా వచ్చింది. తారక్, విక్రమ్ మధ్య వచ్చే సీన్స్ అదిరిపోతాయి. సంధ్య గారు తెరపై చక్కగా కనిపించారు. డైరెక్టర్ ఖగేష్‌కి ఇది మొదటి సినిమా అన్నట్టుగా లేదు. విక్రమ్ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. ఈ మూవీలో విక్రమ్ అద్భుతంగా నటించారు. ఈ చిత్రం గొప్ప విజయం సాధిస్తుంది’ అని అన్నారు.ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాట్లాడుతూ .. “అనకాపల్లి’ సినిమాలో దేవ్ జండ్ గారి మ్యూజిక్ బాగుంది. ఇప్పటికే అన్ని పాటలు హిట్ అయ్యాయి. ఇంత మంచి సినిమాని మాకు ఇచ్చిన మేకర్స్‌కి థాంక్స్. ఈ సినిమా అక్టోబర్ 2న విడుదల కాబోతోంది. అందరూ చూడండి’ అని అన్నారు. నిర్మాత కాండ్రేగుల నాయుడు మాట్లాడుతూ .. ‘మా సినిమాని రిలీజ్ చేస్తున్న మైత్రి సంస్థకి ధన్యవాదాలు. రసూల్ గారు చేసిన ‘భగీరథ’ చిత్రం నా జీవితాన్ని మార్చింది. నా అనకాపల్లి ప్రజలు నన్ను నమ్మి వారి భూమినంతా నా చేతుల్లో పెట్టారు. ‘భగీరథ’ చిత్రంలో నాజర్ గారు రవితేజ గారికి ఐదు లక్షల చెక్ ఇచ్చినట్టు, నా గురువు దాడి వీరభద్రయ్య గారి కొడుకు దాడి జగన్ ప్రభాకరు నాకు ఐదు లక్షల చెక్ ఇచ్చారు. అలా మొదలైన నా ప్రయాణం ఇప్పుడు ఐదు వందల ఎకరాల్లో లే అవుట్ వేసే స్థాయికి వచ్చింది. మా ఈ కార్యక్రమానికి వచ్చిన వినాయక్ గారికి, మైత్రి రవి గారికి, శివ నిర్వాణ గారికి, సాయి రాజేష్ గారికి థాంక్స్. నాకు ఈ అవకాశం ఇచ్చిన త్రినాథరావు నక్కిన గారికి థాంక్స్’ అని అన్నారు.సినిమాటోగ్రఫర్, డైరెక్టర్ రసూల్ మాట్లాడుతూ .. “శ్రీధర్ ఫోన్ చేసి నాకు ఈ ఈవెంట్ గురించి చెప్పారు. నిర్మాత నాయుడికి నువ్వంటే ఇష్టం.. ఈవెంట్‌కి రావాలి అని ఆయన నాకు చెప్పారు. ఆ అభిమానం ఆయన మాటల్లో తెలుస్తోంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ దేవ్‌జండ్ మాట్లాడుతూ .. “త్రినాథ్ గారి వల్లే ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాను. విక్రమ్ అద్భుతంగా నటించారు. ఇంద్రజ గారి పాత్రకు ప్రేక్షకులు చప్పట్లు కొడతారు. తారక్ పొన్నప్ప అందరినీ భయపెడతాడు. సంధ్య చక్కగా నటించారు. ఖగేష్ ఈ మూవీని గొప్పగా చిత్రీకరించారు. మా కోసం వచ్చిన అతిథులందరికీ థాంక్స్. మా చిత్రం అక్టోబర్ 2న రాబోతోంది. అందరూ సపోర్ట్ చేయండి’ అని అన్నారు.కెమెరామెన్ మాయా వి మాట్లాడుతూ .. “అనకాపల్లి’ సినిమా అద్భుతంగా వచ్చింది. ఇదంతా కూడా త్రినాథ్ గారి విజన్‌తోనే సాధ్యమైంది. ఖగేష్ ఈ మూవీని ఎంతో రస్టిక్‌గా తెరకెక్కించారు. రూటెడ్, రస్టిక్ విలేజ్ డ్రామాగా సినిమా రాబోతోంది. విక్రమ్‌కి అద్భుతమైన టాలెంట్ ఉంది. తారక్ పొన్నప్ప, సంధ్య, ఇంద్రజ గారు, త్రినాథ్ గారు గొప్పగా నటించారు. అక్టోబర్ 2న మా సినిమా రాబోతోంది. అందరూ చూడండి’ అని అన్నారు.

జ్యోతిక కోసం సూర్య నాలుగేళ్లు ఎదురు చూశాడు: శివకుమార్

కోలీవుడ్ క్యూట్ కపుల్ సూర్య జ్యోతిక తమ 20వ పెళ్లిరోజును ఘనంగా సెలబ్రేట్ చేసుకున్న సంగతి తెలిసిందే. పిల్లలు దియా, దేవ్, తమ్ముడు కార్తితో పాటు అత్యంత సన్నిహితుల మధ్య జరిగిన ఈ వేడుక ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో సూర్య తండ్రి, సీనియర్ నటుడు శివకుమార్ ఈ జంటపై ప్రశంసల వర్షం కురిపించారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.“ఎవరినీ ప్రేమించట్లేదేంటి?’ అని సూర్యను వాళ్ల అమ్మ ఓసారి అడిగింది. ‘ఎవరు పడితే వాళ్ల మీద ప్రేమ పుట్టదు’ అని బదులిచ్చాడు. ఆ తర్వాత ముంబయికి చెందిన జ్యోతికతో ప్రేమలో పడ్డాడు. పెళ్లి చేసుకుంటే ఆమెనే చేసుకోవాలని పట్టుబట్టి.. నాలుగేళ్ల పాటు ఎదురుచూశాడు” అని ఆయన గుర్తుచేసుకున్నారు. “పెళ్లయ్యాక జ్యోతిక కావాలనుకుంటే సూర్యను ముంబయి తీసుకెళ్లి సెటిల్ అయ్యేది. అప్పుడు నేను కూడా ఏమీ అనలేకపోయేవాడిని. కానీ, ఆమె అలా చేయలేదు. తన సొంతూరుకి దూరంగా 18 ఏళ్లు మాతో పాటే ఉమ్మడి కుటుంబంలో కలిసుంది. ఈ రోజుల్లో కొందరు హీరోయిన్లు పెళ్లి తర్వాత పిల్లల్ని కనడానికి ఆసక్తి చూపరు. భర్తను అత్తమామలకు దూరంగా తీసుకెళ్తుంటారు. కానీ, జ్యోతిక అలా కాదు. మాతో పాటే ఉంటూ ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది. ప్రస్తుతం వాళ్ల పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. 20 ఏళ్లుగా ఈ జంట ఎంతో అన్యోన్యంగా ఉండటం చూస్తుంటే ఓ తండ్రిగా నాకెంతో గర్వంగా ఉంది” అని కోడలిని శివకుమార్ కొనియాడారు.



మీరు చూడబోయేది మామూలు కుటుంబాన్ని కాదు!

“గొప్ప ప్రేమకథలైన ‘నువ్వు నాకు నచ్చావ్’, ‘మల్లీశ్వరి’ తర్వాత మరో మంచి కథని రాసి తీసుకొచ్చారు త్రివిక్రమ్. ఆసక్తికరమైన కాన్సెప్ట్, ఊహించని మలుపులు ఉంటాయి. ఇందులో ప్రేక్షకులు చూడబోయేది మామూలు కుటుంబాన్ని కాదు, వేరే స్థాయి కుటుంబం” అన్నారు వెంకటేశ్. ఆయన కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘అదర్శ కుటుంబం – హౌస్ నెంబర్.47’ (ఏకే – 47). శ్రీనిధిశెట్టి కథానాయిక. నివేదా పేతురాజ్, డింపుల్ హయాతి కీలక పాత్రలు పోషించారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. ఈ చిత్రం అక్టోబరు 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని ‘నారాయణమ్మ...’ పాటని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఓ వేడుకలో ఆదివారం విడుదల చేశారు. తమన్ స్వరపరిచిన ఈ పాటకి రామజోగయ్యశాస్త్రి సాహిత్యం సమకూర్చగా, ప్రభ, రామ్ మిర్యాల ఆలపించారు.వేడుకని ఉద్దేశించి వెంకటేశ్ మాట్లాడుతూ “పెళ్లికాని ప్రసాద్‌గా ఇదివరకు కనిపించా. ఆ రోజులు అయిపోయాయి. ఇప్పుడు ఏం చేద్దాం అని బాగా ఆలోచించి ఈ కథతో వస్తున్నాం. తప్పకుండా ప్రేక్షకులు ఆస్వాదిస్తారు. అద్భుతమైన సన్నివేశాలు ఉన్నాయి. త్రివిక్రమ్ చాలా బాగా తీర్చిదిద్దారు. తమన్ పాటలు చాలా ఉత్సాహంగా సాగుతాయి. నిర్మాతలు రాధాకృష్ణ, వంశీ అద్భుతమైన వ్యక్తులు.



వారి సంస్థలో ఈ సినిమా చేయడం సంతోషంగా ఉంది” అన్నారు. అనంతరం కథానాయికలతో కలిసి నారాయణమ్మ పాటకు స్టెప్పులేశారు వెంకటేశ్.దర్శకుడు త్రివిక్రమ్ మాట్లాడుతూ “నా అభిమాన నటుడు వెంకటేశ్. నేను పరిశ్రమకు వచ్చిన కొత్తలో మొట్ట మొదటగా పెన్ను పట్టి రాసిన సంభాషణ ఆయన సినిమాకే. అది... ‘పవిత్రబంధం’ సినిమా. ఆ విషయంలో ఎప్పటికీ కృతజ్ఞుడినై ఉంటాను. ‘నువ్వు నాకు నచ్చావ్’ కథ కోసమే మేం తొలిసారి కలుసుకున్నాం. అప్పుడు పవిత్రబంధం సంభాషణల గురించి గుర్తు చేసుకున్నారు. ఆయన నాతో ఎంత సన్నిహితంగా మాట్లాడినా సరే, నాకు ఎప్పుడూ ఎంతో కొంత భయం ఉంటుంది. అది గౌరవంతో కూడిన ఇష్టం వల్ల వచ్చిన భయం అనుకుంటా. 76 సినిమాల తర్వాత కూడా ఆయన సినిమా గురించి ఎంతో తపిస్తుంటారు. వయసు ప్రభావం ఏమాత్రం కనిపించని కథానాయకుడు. తమన్, రామజోగయ్యశాస్త్రితో నా అనుబంధం ఎప్పట్నుంచో కొనసాగుతోంది. అందరికీ నచ్చే సినిమా ఇది. థియేటర్లలో కలుద్దాం” అన్నారు.సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ “వెంకటేశ్ – త్రివిక్రమ్ కలయికలో సినిమా కోసం నేను పదేళ్లుగా ఎదురు చూస్తున్నా. వెంకటేశ్‌తో సినిమా నేను కన్న ఓ కల. ‘అదర్శ కుటుంబం’తో అది నెరవేరుతుండడం ఆనందంగా ఉంది. ఈ సినిమా ప్రయాణం ఎంతో సరదాగా సాగుతోంది. నేపథ్య సంగీతం పనుల్ని ఎంతగానో ఆస్వాదిస్తున్నా. ఇందులో ఇంకా చాలా పాటలు ఉన్నాయి. తర్వాత వచ్చే పాట కూడా చాలా బాగుంటుంది. అందరూ ఆస్వాదించేలా ఈ సినిమా ఉంటుంది” అన్నారు.“త్రివిక్రమ్ సినిమాలంటే నాకు చాలా ఇష్టం. ఆయన సినిమా సెట్‌లో వాతావరణం గురించి అందరూ చెప్పేవారు. నా సినీ జీవితంలో ఇంత సరదాగా చిత్రీకరణ చేసిన సినిమా ఇదే. త్రివిక్రమ్ నుంచి ఎంతో నేర్చుకున్నా. వెంకటేశ్ చాలా మంచి మనిషి. మాపై ఎలాంటి ఒత్తిడి లేకుండా సెట్‌లో వాతావరణాన్ని సృష్టించారు. త్రివిక్రమ్ – వెంకటేశ్ అంటే బంగారంలాంటి కలయిక. అందులో నేను భాగం కావడం గౌరవంగా భావిస్తున్నా” అన్నారు శ్రీనిధి.“చాలా కాలం తర్వాత నేను ప్రత్యేక గీతం చేసిన సినిమా ఇది. వెంకటేశ్‌తో కలిసి డ్యాన్స్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ పాట ఒప్పుకోవడానికి తొలి కారణం త్రివిక్రమ్. ఆయన్ను గురూజీ అని ఎందుకు పిలుస్తారో ఈ సినిమా ప్రయాణం తర్వాత అర్థమైంది. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు” అన్నారు డింపుల్ హయాతి. “అల వైకుంఠపురములో..’ సినిమా నాకు నటిగా ఎంతో పేరు తీసుకొచ్చింది. మరో అవకాశం ఇచ్చిన త్రివిక్రమ్‌కు కృతజ్ఞతలు. ఆయన సినిమా అంటే కథ వినకుండా ఒప్పుకుంటుంటా” అన్నారు నివేదా పేతురాజ్. “త్రివిక్రమ్, తమన్ సహకారంతో మంచి సరదా పాట రాశా. ఇదే పాట ప్రచారానికి నాంది పలికింది. సినిమా బ్రహ్మాండమైన విజయాన్ని నమోదు చేయాలని కోరుకుంటున్నా” అన్నారు రామజోగయ్యశాస్త్రి. ఈ కార్యక్రమంలో యువీణ, రాజా ప్రజ్వల్, నృత్య దర్శకుడు భానుతోపాటు, ఇతర చిత్రబృందం పాల్గొంది.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం సెప్టెంబర్ 29,2026

చిన్న సినిమాలను తొక్కిపెడితే ఊరుకోం: ‘ఓ అందాల రాక్షసీ’ హీరో షిరాజ్ మెహదీ ఆగ్రహం

సినీ ఇండస్ట్రీలో మాఫియా రాజ్యమేలుతోంది

అడుగడుగునా మోసం, దగా ఉంది

ఎలాగైనా సినిమాను త్వరలో రీరిలీజ్ చేస్తాను

జన తెలంగాణ సినిమా

తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న సినిమాల పట్ల వివక్ష తీవ్రస్థాయికి చేరిందని, కష్టపడి నిర్మించిన చిత్రాలకు థియేటర్లు ఇవ్వకుండా ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లను నాశనం చేస్తున్నారని ‘ఓ అందాల రాక్షసీ’ మూవీ మేకర్, హీరో షిరాజ్ మెహదీ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరి సహకారంతో, మంచి సాంకేతిక నిపుణులతో ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించానని, అయితే ఈ సినిమాను సరిగ్గా థియేటర్లలో విడుదల చేస్తే రికార్డులు బద్దలవుతాయని ధీమా వ్యక్తం చేశారు. సినిమా థియేటర్ల కేటాయింపులో ఎదురవుతున్న అన్యాయంపై ఇప్పటికే 40 కి పైగా ప్రెస్ మీట్లు, 50 ఇంటర్వ్యూలు ఇచ్చినట్లు తెలిపారు.

“క్యూబ్, యుఎఫ్ఒలు దోపిడీ చేస్తున్నాయి”

సెన్సార్ నిబంధనలు, ఏడీసీసీ ప్రాసెస్ పేరుతో చిన్న నిర్మాతల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని షిరాజ్ ఆరోపించారు. క్యూబ్, యుఎఫ్ఒ డిజిటల్ ప్రొవైడర్లు వారానికి రూ. 2,000 లో చేసే పనికి ప్రతి థియేటర్ నుండి రూ. 10 వేల నుండి ?12 వేల వరకు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ విధానం వల్ల చిన్న నిర్మాతలు కోలుకోలేని విధంగా నష్టపోతున్నారని తెలిపారు.

ఫిల్మ్ ఛాంబర్ తీరుపై మండిపాటు

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ చిన్న ప్రొడ్యూసర్లకు, డైరెక్టర్లకు అండగా నిలవకపోగా, నల్లుల లాగా నలిపేస్తోందని ధ్వజమెత్తారు. ఐనాక్స్, పివిఆర్, ఏషియన్ ఫిల్మ్స్ వంటి ప్రముఖ మల్టీప్లెక్స్ కాంప్లెక్స్‌లు మొదట థియేటర్లు ఇస్తామని చెప్పి, చివర్లో హ్యాండ్ ఇచ్చారని, దీనిపై చట్టపరంగా నోటీసులు ఇచ్చామని, హైకోర్టు నుండి సమన్లు కూడా



వెళ్లాయని పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి

సినిమా పరిశ్రమలో సాగుతున్న ఈ మాఫియా పోకడలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని, చిన్న సినిమాలకు తగిన రక్షణ కల్పించాలని వేడుకున్నారు. పరిశ్రమలో పనిచేసే డ్రైవర్లు, మేకప్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, జూనియర్ ఆర్టిస్టుల సంక్షేమం కోసం హెల్త్ ఇన్సూరెన్స్ వంటి చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు బెదిరింపులు వచ్చినా, ప్రాణాలు పోయినా సరే చిన్న సినిమాల హక్కుల కోసం తన పోరాటం ఆగదని, 100 ప్రెస్ మీట్లు, ర్యాలీలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అంతిమంగా ఈ యుద్ధంలో విజయం సాధించి తీరుతానని, త్వరలోనే ప్రేక్షకుల ముందుకు ‘ఓ అందాల రాక్షసీ’ చిత్రాన్ని తీసుకొస్తానని ఆయన స్పష్టం చేశారు.

‘ఓ అందాల రాక్షసీ’ చిత్రానికి థియేటర్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతోందని, పరిశ్రమలోని పెద్దల వైఖరి వల్ల చిన్న సినిమాలు, చిన్న నిర్మాతలు దారుణంగా దెబ్బతింటున్నారని పలువురు సినీ, న్యాయ, రక్షణ రంగాల ప్రముఖులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న చిత్ర పరిశ్రమను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

చిన్న ప్రొడ్యూసర్లను బలితీసుకుంటున్నారు: ప్రొడ్యూసర్ అహ్మద్

సమావేశంలో ప్రొడ్యూసర్ అహ్మద్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. “పరిశ్రమలో చిన్న సినిమాలకు, చిన్న ప్రొడ్యూసర్లకు కనీస గౌరవం, అవకాశాలు దక్కడం లేదు. ఎంతో శ్రమించి, కోట్ల రూపాయలు వెచ్చించి తీసిన సినిమాలను థియేటర్లు ఇవ్వకుండా తొక్కిపెడుతూ ప్రొడ్యూసర్లను పూర్తిగా చంపేస్తున్నారు. ఈ రకమైన దోపిడీ వ్యవస్థ మారకపోతే చిన్న నిర్మాతలు తీవ్రంగా నష్టపోతారు” అని ఆవేదన వ్యక్తం చేశారు.

మంచి సినిమాను బతికించండి: జబర్దస్త్ పార్థ

జబర్దస్త్ పార్థ మాట్లాడుతూ.. “కంటెంట్ ఉన్న ఇంత మంచి సినిమాకు థియేటర్లు ఇవ్వకపోవడం నిజంగా విచారకరం. కష్టపడి తీసిన ఇలాంటి మంచి సినిమాలను ప్రేక్షకుల ముందుకు రాకుండా అడ్డుకోకండి. పరిశ్రమ నిలబడాలంటే ఇలాంటి చిన్న సినిమాలను ప్రోత్సహించి బతికించాలి” అని కోరారు.

ఫిలిం ఛాంబర్ స్పందించాలి.. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి: రిటైర్డ్ ఔజూ లక్ష్మణ్

రిటైర్డ్ ఔజూ లక్ష్మణ్ మాట్లాడుతూ.. “ఒక చిన్న సినిమాను తొక్కిపేస్తే దాని వెనుక ఉన్న ఎన్నో కుటుంబాలు రోడ్డున పడతాయి. ‘ఓ అందాల రాక్షసీ’ సినిమా చాలా బాగుంది. ఇలాంటి చిత్రాలకు ఫిల్మ్ ఛాంబర్ పెద్దలు పూర్తిస్థాయిలో సపోర్ట్ చేయాలి. ఈ సమస్యలన్నింటినీ అందరూ కలిసికట్టుగా ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చి సినిమాటోగ్రఫీ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని సూచిస్తున్నాను” అని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న శైలజ కూడా చిత్రబృందానికి తన పూర్తి మద్దతు తెలిపారు.

ఇండస్ట్రీలో 80% మాఫియా ఉంది.. అవగాహన లేకుండా రావద్దు: హైకోర్టు అడ్వకేట్, ప్రొడ్యూసర్ ఆర్.వి. రెడ్డి

హైకోర్టు అడ్వకేట్, ప్రొడ్యూసర్ ఆర్.వి. రెడ్డి ఇండస్ట్రీలోని లోసుగులను, తన అనుభవాలను వివరిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినీ పెద్దలు డబ్బులు తీసుకుని 200 థియేటర్లు ఇస్తామని చెప్పి కేవలం 60 థియేటర్లలోనే విడుదల చేయడంతో మేం రూ. 10 కోట్లు నష్టపోయాం. ఇండస్ట్రీ గురించి పూర్తిగా తెలుసుకోకుండా గుడ్డిగా రావడం మా లాంటి వారి తప్పే. కొత్తగా వచ్చే ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు ఇండస్ట్రీ పరిస్థితులు తెలుసుకోకుండా బ్లైండ్‌గా రాకండి.”

“ఈరోజు సినీ పరిశ్రమలో 80% మాఫియా ఏలుతోంది. కష్టపడి సంపాదించిన సొమ్మును దోచుకుంటున్నారు. అసలు ఇండస్ట్రీలో ఏం జరుగుతోంది? సినిమాకు ఎందుకు పెట్టుబడి పెడుతున్నారు? అనేది ముందుగా తెలుసుకోండి. ఈ రోజుల్లో రూ. 50 లక్షలు, కోటి రూపాయలతో సినిమా తీస్తామని చెప్పి చాలామంది మభ్యపెడతారు. కానీ థియేటర్లలో పెద్ద సినిమాగా రాణించాలంటే కనీసం ?50 కోట్లు లేనిదే కుదరని పరిస్థితి ఏర్పడింది. డైరెక్షన్, ప్రొడక్షన్, మెయిన్‌గా డిస్ట్రిబ్యూషన్ దగ్గరే అసలు ప్రాబ్లమ్ వస్తుంది. మనకు ఇండస్ట్రీ బేసిక్స్ తెలియకపోవడం వల్లే ఇదంతా జరుగుతోంది. అయితే కొత్త డైరెక్టర్లు మోసం చేయాలనుకోరు, వారు ఎలాగైనా ఎదగాలని కష్టపడతారు. కాబట్టి ప్రొడ్యూసర్లు ఇండస్ట్రీ మార్కెట్‌పై అవగాహన పెంచుకుని అడుగులు వేయాలి” అని ఆర్.వి. రెడ్డి హితవు పలికారు.

ఎంజి ఆర్ట్స్, ఐఎఫ్ఎక్స్ స్టూడియోస్ ప్రై.లి బ్యానర్లపై పద్మనాభ రెడ్డి, మార్గం గోపి సంయుక్తంగా, మహేంద్ర ఎస్ గైక్వాడ్ సహా నిర్మాత గా నిర్మిస్తున్న చిత్రం ‘రిచ్’.. పూజా కార్యక్రమాలతో ఘనంగా సినిమా ప్రారంభం



జన తెలంగాణ సినిమా

బేబీ ఆరాధ్య ఆదర్శ సమర్పణలో ఎంజి ఆర్ట్స్, ఐఎఫ్ఎక్స్ స్టూడియోస్ ప్రై.లి బ్యానర్లపై పద్మనాభ రెడ్డి, మార్గం గోపి, మహేంద్ర ఎస్ గైక్వాడ్ కో ప్రొడ్యూసర్ గా సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ‘రిచ్’. ఏ బస్తీ బాయ్ లవ్ స్టోరీ అనేది ఉపశీర్షిక. మోహిత్ పెడాడ, శ్రీజిత ఘోష్ జంటగా నటిస్తున్న ఈ మూవీని రాజా నరేంద్ర తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గోపీ మోహన్, దశరథ్, ఎ సముద్ర, + రామ్ ప్రసాద్, డి ఎస్ రావు, మిట్టపల్లి సురేందర్, ముక్కు అవినాష్,ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పూజా కార్యక్రమం అనంతరం..

నిర్మాత పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ .. ‘రాజా నరేంద్ర గారు ‘రిచ్’ కథను చాలా రిచ్‌గా చెప్పారు. ఆ తర్వాత ఈ కథలోకి గోపీ గారు వచ్చారు. సాయి కార్తీక్ ఆ తర్వాత జాయిన్ అయ్యారు. మోహిత్, శ్రీజిత ఘోష్ యాడ్ చేశారు. వచ్చే నెలలో ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కానుంది. వీలైనంత త్వరగానే ఈ చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తామ’ని అన్నారు.

హీరో మోహిత్ పెడాడా మాట్లాడుతూ .. ‘మా ‘రిచ్’ లాంటి మంచి కథకు మంచి నిర్మాతలు దొరికారు. రాజా గారు అద్భుతంగా కథను రాసుకున్నారు. ఇంటర్వెల్ నెక్స్ట్ లెవెల్లో ఉంటుంది. క్లైమాక్స్‌కి గూస్ బంప్స్ వస్తుంది. యాక్టింగ్ చేస్తూ రాజా గారు కథను అద్భుతంగా నెరేట్ చేశారు. సాయి కార్తీక్ పాటలు అద్భుతంగా వచ్చాయి. సతీష్ రెడ్డి గారి కెమెరా వర్క్ మా సినిమాకి ప్లస్ అవుతుంది. ఈ మూవీ తర్వాత మేమంతా కూడా రిచ్ అవుతాం’ అని అన్నారు.

నిర్మాత మార్గం గోపి మాట్లాడుతూ .. ‘మా ‘రిచ్’ సినిమాని ఈ రోజు ప్రారంభించాం. పద్మనాభ రెడ్డి గారితో కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నాం. మా చిత్రం అద్భుతంగా ఉండబోతోంది. మా సినిమాకి అందరూ సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను’ అని అన్నారు.

దర్శకుడు రాజా నరేంద్ర మాట్లాడుతూ .. ‘మా ‘రిచ్’ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన నిర్మాతలకు థాంక్స్. ప్రస్తుత తరానికి నచ్చేలా బస్తీ బాయ్ లవ్ స్టోరీని తెరకెక్కిస్తున్నాం. వచ్చే నెలలో షూటింగ్ స్టార్ట్ చేస్తున్నాం. త్వరలోనే ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తాం. మాకు మీడియా ఇలానే సపోర్ట్ చేస్తూ ఉంటుందని ఆశిస్తున్నాను’ అని అన్నారు

సహ నిర్మాత మహేంద్ర గైక్వాడ్ మాట్లాడుతూ .. ‘నాకు తెలుగు అంతగా రాదు. ‘రిచ్’ మూవీని హిందీలోనూ రిలీజ్ చేస్తాం. ముందు తెలుగులో ఈ మూవీని విడుదల చేసి.. అక్కడ డబ్ చేస్తాం. అందమైన ప్రేమ కథతో ఈ చిత్రం రాబోతోంది’ అని అన్నారు.

హీరోయిన్ శ్రీజిత ఘోష్ మాట్లాడుతూ .. “రిచ్’ సినిమాలో భాగం అవ్వడం ఆనందంగా ఉంది. ఈ రోజు ఇలా మా మూవీ ప్రారంభోత్సవం జరగడం సంతోషంగా ఉంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ‘రిచ్’ చిత్రం అందరినీ ఆకట్టుకోనుంది’ అని అన్నారు.

నటి పూజా కేంద్రే మాట్లాడుతూ .. “రిచ్’ చిత్రంలో నాకు మంచి రోల్ ఇచ్చారు. ఆద్యంత నవ్విస్తూనే ఉంటాను. మా సినిమాకి మీడియా, ఆడియెన్స్ సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను’ అని అన్నారు.

నటీనటులు : మోహిత్ పెడాడా, డైరెక్టర్ దశరథ్, శ్రీజితా ఘోష్, విక్రమ్ ఆదిత్య ,పూజా కేంద్రే, ఆదిత్య(డంబార్), తపస్వీ రావ్, సిమ్రాన్ బొబ్బిలి, జబర్దస్త్ అజయ్, క్రాంతి రెడ్డి తదితరులు

టెక్నికల్ టీం

సమర్పణ– బేబీ ఆరాధ్య

బ్యానర్స్ – ఎంజి ఆర్ట్స్, ఐఎఫ్ఎక్స్ స్టూడియోస్ ప్రై.లి

నిర్మాతలు –పద్మనాభ రెడ్డి, మార్గం గోపి

దర్శకుడు – రాజా నరేంద్ర

సహ నిర్మాత – మహేంద్ర గైక్వాడ్ (వీ+ గ్రూప్)

సంగీత దర్శకుడు – సాయికార్తీక్

సినిమాటోగ్రఫీ – సతీష్ రెడ్డి మాసం (ణ.ఖీ.ం)

పీఆర్వో – సాయి సతీష్

“రణబాలి” – నెవర్ ఫర్ గెట్ ది ట్రూత్ డాక్యుమెంటరీ సిరీస్ ఫస్ట్ ఎపిసోడ్ ‘ది ఫెమైన్ వి ఫర్ గాట్’ విడుదల



జన తెలంగాణ సినిమా

విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ “రణబాలి”. ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై “రణబాలి” సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా “రణబాలి” సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

“రణబాలి” నెవర్ ఫర్ గెట్ ది ట్రూత్ పేరుతో రూపొందించిన 4 ఎపిసోడ్స్ డాక్యుమెంటరీ సిరీస్ లో ఫస్ట్ ఎపిసోడ్ ‘ది ఫెమైన్ వి ఫర్ గాట్’ ఈ రోజు స్ట్రీమింగ్ కు వచ్చేసింది. ఈ ఎపిసోడ్ లో 1876 – 78 మధ్య కాలంలో బ్రిటీషర్స్ సృష్టించిన కరువు కోటి మంది భారతీయుల ప్రాణాలు తీసిన విషాద ఘటనను వెల్లడించారు. భారతీయులు ఆకలితో చనిపోతుంటే, బ్రిటీషర్లు తమ దేశానికి టన్నుల కొద్దీ ధాన్యం ఎలా తరలించారో చూపించారు. 150 ఏళ్ల ఈ చరిత్రను రీసెర్చ్ చేసి ఈ సినిమాగా రూపొందించారు. ఈ భారీ ప్రయత్నాన్ని హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రశ్మిక, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ తెలిపారు.

డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ మాట్లాడుతూ – మేము బ్రిటీషర్స్, వారి సామ్రాజ్య చరిత్ర గురించి వందలాది చిత్రాల చూశాం. ఎక్కడా కరువు గురించి వాళ్లు పేర్కొనలేదు. హిస్టరీలో 1976 – 78 మధ్య కాలంలో ది గ్రేట్ మద్రాస్ కరువు ఏర్పడింది అని ఉంది. ఈ రెండేళ్ల కాలంలో కరువు కారణంగా కోటి మంది భారతీయులు చనిపోయారు. ఆ కాలంలో భారతీయుల మొత్తం జనాభా 25-30 కోట్లుగా ఉండేది. వారిలో కోటి మంది చనిపోవడం అంటే ఎంత విషాధమో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటన గురించి తెలుసుకునేందుకు లోతైన పరిశోధన చేశాం. కలెక్టర్ ఆఫీస్ లకు, లైబ్రరీలకు, పాత లైబ్రరీలకు వెళ్లి ఎన్నో పుస్తకాలను, గెజిట్ లను పరిశీలించాం. అన్నారు

హీరోయిన్ రశ్మిక మందన్న మాట్లాడుతూ – ఈ కరువు ఘటన గురించి విన్నప్పుడు చాలా బాధగా అనిపించింది. వారు చేసిన త్యాగాలను, పడిన బాధను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాను. చరిత్రలో ఏం జరిగిందో తెలుసుకున్నాను. ఇలాంటి గొప్ప చిత్రంలో నటించే అవకాశం అరుదుగా వస్తుంటుంది. అన్నారు.

హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – ఈ కరువు కాలంలో మన భారతీయులు ఆకలితో చనిపోతుంటే, మరోవైపు బ్రిటీషర్స్ లక్షలాది టన్నుల ధాన్యం బ్రిటన్ కు, వారు యుద్ధాలు చేస్తున్న ప్రాంతాలకు తరలించేవారు. 150 ఏళ్ల క్రితం ఈ ఘోర ఘటన జరిగింది. ఆకలితో అలమటిస్తూనే బ్రిటీషర్స్ కోసం ప్రజలు ధాన్యం మోసేవారు. ఇది ఒకప్పుడు నిజంగా జరిగిందనే వాస్తవాన్ని గుర్తుపెట్టుకుంటూ ఒక మంచి స్టోరీని తెరకెక్కించాం. ఆ కరువు కాలంలో అమరులైన ప్రజలకు నివాళిగా ఈ మూవీని రూపొందించాం. అన్నారు.

ఈ నెల 30న సెకండ్ ఎపిసోడ్ ‘ది హిస్టరీ వి ఫర్ గాట్’, అక్టోబర్ 2న మూడో ఎపిసోడ్ ‘ది మెన్ వి ఫర్ గాట్’ స్ట్రీమింగ్ కు రాబోతున్నాయి. నాలుగో ఎపిసోడ్ ‘ది లాస్ట్ లోడ్’ స్ట్రీమింగ్ డేట్ ను త్వరలో ప్రకటించనున్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775